# నేడు ధర్మపురికి రానున్న కేసిఆర్

**సుమారు 50 వేలమంది హాజరవుతారని భారాసా నాయకులు అంచనా**

**ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాట్లు పూర్తి**

**ధర్మపురి, పభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో భారాసా ఆధ్వర్యంలో గురువారం ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసిఆర్ హాజరుకానున్నారు.





2 లో..


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 2, నవంబర్ 2023 | 16 పేజీలు


మేడిగడ్డ బ్యారేజ్ ఘటన మరువక ముందే

## సరస్వతీ బ్యారేజీలో మరో ఘటన

**సరస్వతీ బ్యారేజ్ పిల్లర్ల కింద ఏర్పడ బుంగలు**

**ఖాళీ అవుతున్న బ్యారేజీ నీటి నిల్వలు**

వివరాలు మెయిన్‌లో



నేడు మేడిగడ్డకు

## రాహూల్‌గాంధీ

**కుంగిన ప్రాజెక్టును పరిశీలించనున్న కాంగ్రెస్ అధినేత**



**మంథని - ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం లక్షలకోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వర ప్రాజెక్టుకు గుండె కాయలాంటి మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారగా నేడు గురువారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించటానికి రానున్నారు. తెలంగాణలో రాహూల్‌గాంధీ ఎన్నికల ప్రచారం జరుగుతుండటంతో గురువారం కాళేశ్వరం ప్రాజెక్టును రాహూల్‌గాంధీ సందర్శించనున్నారు.

2 లో..

## కరీంనగర్ కలెక్టర్ క్యాంప్ నివాసంలో చోరీ

16వ పేజీలో...




## టిఎస్ఎల్ఏ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మీడియాకు రామగుండం కమీషనరేట్‌లో పోల్ ప్రిపరెడ్‌నెస్ వర్క్‌షాప్






**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో టిఎస్ఎల్ఏకు సాధారణ ఎన్నికల నేపథ్యంలో మీడియా పోల్ ప్రిపరెడ్‌నెస్ వర్క్‌షాప్‌ను పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. కమీషనరేట్ పరిధిలో మొత్తం 9 అసెంబ్లీ ఎన్నికల వర్గాలకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ వర్క్‌షాప్‌ను ప్రింట్ అండ్ డిజిటల్ మీడియా విలేకరులకు నిర్వహించారు. కమీషనరేట్‌లో పాక్షిక అసెంబ్లీ నియోజక వర్గాల వివరాలు ఈ విధంగా ఉన్నాయని, పెద్దపల్లి జోన్‌లో మంథని అసెంబ్లీలో నాలుగు మండలాలు, పాలకుర్తిలో నాలుగు గ్రామాలు, ధర్మపురి నియోజక వర్గం ధర్మారం మండలంలోని 29 గ్రామాలు, జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామం, పాలకుర్తి మండలంలో మూడు గ్రామాలు ఉన్నట్లు సిపి తెలిపారు. అదేవిధంగా సిర్పూర్ అసెంబ్లీ నియోజక వర్గ భీమిని మండలంలోని 3 గ్రామాలు, కన్నెపల్లి మండలంలోని రెండు గ్రామాలు ఉన్నట్లు తెలిపారు. పెద్దపల్లి మండలంలో 16 పోలీస్ స్టేషన్లు, మంచిర్యాల మండలంలో 25 పోలీస్ స్టేషన్ ఉండగా, సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్, హోంగార్డుల పోలీస్ సిబ్బందితోపాటు పారా మిలటరీ, సిబ్బందిని కూడా పోలింగ్ స్థానాలు, మార్గాలు, పోలింగ్ అధికారులు, వస్తువుల రవాణా, రిసెప్షన్ కేంద్రాలు, పంపిణీ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలకు భద్రత ఏర్పాటు చేయడంలో సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు. రామగుండం కమీషనరేట్‌లో నామినేషన్ కేంద్రాలు 6 ఉన్నాయని, నామినేషన్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను నిర్వహించడానికి బందోబస్తు పథకాన్ని, భద్రతా సిబ్బందిని నియమించేటప్పుడు తమ ఇసిఐ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నాని తెలిపారు. ఈ నెల 3 నుంచి 15 వరకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వివిధ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేయడానికి నామినేషన్ కేంద్రాలకు రానున్నారని, శాంతి భద్రతలు, శాంతి, ప్రశాంతత కాపాడేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి 10 మీటర్ల వ్యాసార్థంలో 144 సెక్షన్, 5లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశ పరచడాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటన ఉత్తర్వులున్నాయని, తద్వారా నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రామగుండం కమీషనరేట్‌లో ఓటర్ల సంఖ్య 13,64,020 ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా కమీషనరేట్ పరిధిలో మొత్తం 897 పోలింగ్ స్థానాలు, 1564 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ 09న టిఎస్ఎల్ఏ 2023 ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన వెంటనే, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు రూ.3,45,35,406, మద్యం 5120.597 లీటర్లు, రూ.24,48,737 విలువైన లోహాలు, ఉచితాలు 34 స్పీకర్లు, 26 యాంప్లి ఫయర్లు, 6 టేకు దుంగలు, 760 చీరలు, 332 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 798 కేసుల్లో 2739 మంది వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 68 మంది ఆయుధాల లైసెన్స్ హోల్డర్లు ఉన్నారని, వీరిలో 31 మంది సంబంధిత పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేశారని, బ్యాంక్ సెక్యూరిటీ సిబ్బంది 37 మందికి మాత్రమే మినహాయింపు ఇవ్వబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు తదితరులున్నారు.

## సీఎం కేసిఆర్ రాకతో సమీకరణలు మారేనా

### నేడు జగిత్యాల జిల్లాకు సీఎం కేసిఆర్

### ధర్మపురి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ

### 50 వేల మందిని తరలించేందుకు బిఆర్ఎస్ నాయకుల సన్నాహాలు

### 400 మందితో పోలీస్ బందో బస్తు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో భాగంగా సీఎం కేసిఆర్ జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజక వర్గంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరు కానున్నారు. కాగా జగిత్యాల నియోజక వర్గంలో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాలు ఉండగా మొదట సీఎం కేసిఆర్ ధర్మపురి నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు చేశారు. గత ఎన్నికలలో వడ్లూరి లక్ష్మణ్ పై కొప్పుల ఈశ్వర్ సుమారు 400 ఓట్ల గెలుపొందడంతో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ కౌంటింగ్‌లో అవకతవకలు జరిగాయని కోర్టుకు వెళ్లారు అకేసు ఇప్పటికి నడుస్తున్న విషయం తెలిసిందే. దీంతో సీఎం కేసిఆర్ ధర్మపురి నియోజక వర్గ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి జగిత్యాల జిల్లాలో మొదటి సారిగా ప్రజా ఆశీర్వాద సభ ధర్మపురిలో ప్రరంభించారు. కాగా సీఎం కేసిఆర్ రాష్ట్రంలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకై ఒకే రోజు రెండు మూడు ప్రజా ఆశీర్వాదా సభలలో పాల్గొంటూ కాంగ్రెస్, బిజెపి పార్టీల పై తీవ్ర విమర్శలు చేస్తు బిఆర్ఎస్ అభ్యర్థులలో, ఆయానియోజక వర్గ ప్రజలలో జోష్ నింపు తున్నాడు. కాగా సీఎం కేసిఆర్ ఏర్పాటు చేసిన సభతో ధర్మపురి నియోజక వర్గంలో కొత్త జోష్‌తో సమీకరణలు ఎమైన మారుతాయ అనే అభిప్రాయాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ఆశీర్వాద సభకు ధర్మపురి నియోజక వర్గంనుండి 50 వేల మందని తరలించ డానికి బిఆర్ఎస్ నాయకులు సన్నహాలు చేస్తున్నారు. సీఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ కు గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి సభను విజయతం చేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి , మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

**సీఎం సభకు 400 మంది పోలీస్ బందో బస్తు..** ధర్మపురిలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే సీఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు జగిత్యాల ఎస్పి సన్ ప్రత్‌సంగ్ అధ్వర్యంలో అదనపు ఎస్పి తో పాటు 400 మంది పోలీస్ సిబ్బంది తో బద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు జగిత్యాల డిఎస్‌పి వెంకటస్వామి తెలిపారు.

## నేడు ధర్మపురికి రానున్న కెసిఆర్

మొదటి పేజి తరువాయి..

సాయంత్రం సుమారు 4 గంటలకు ముఖ్యమంత్రి హాజరు కానుండగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కళాశాల మైదానాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజా ఆశీర్వాద సభకు సుమారు 50 వేల మంది హాజరవుతారని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన భారాసా నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి కెసిఆర్ సభను విజయవంతం చేసేందుకు గత రెండు రోజుల నుండి కృషి చేస్తున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు.

## నేడు మేడిగడ్డకు రాహూల్‌గాంధీ

మొదటి పేజి తరువాయి..

లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు 5సంవత్సరాల్లోనే కుంగిపోవటంతో ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు సాంకేతి ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయో బాహ్యప్రపంచానికి తెలిసింది. కాగా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాహూల్‌గాంధీ ప్రతి ఎన్నికల సభలో కాళేశ్వరం ప్రాజెక్టు దానిలో జరిగిన అవినీతి గురించి ప్రస్తావిస్తున్న రాహూల్‌గాంధీ నేరుగా గురువారం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించటానికి రానుండటం సంచలనం రేపుతుంది. ఇదిలా ఉండగా తాజాగా బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం సరస్వతీ బ్యారేజీకి సంబంధించిన మూడు పిల్లర్ల కింద బుంగ ఏర్పడి నీరు బయటకు పోవటంతో మరోసారి ప్రాజెక్టు డొల్లతనం బయటపడింది. బుధవారం సాయంత్రం మంథని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు రాహూల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు వస్తున్నట్లు సమాచారం రావటంతో హుటాహుటిన శ్రీధర్‌బాబు రాహూల్‌గాంధీ పర్యటనకు సంబంధించిన అనుమతులను తీసుకున్నారు. మేడిగడ్డ సందర్శనకు రాహూల్‌గాంధీ గురువారం వస్తే ఎన్నిల సమయంలో రాహూల్‌గాంధీ మంథని నియోజకవర్గానికి రావటం రెండవసారి అవుతుంది. కాగా ఎన్నికల సమయంలో పోలీసులు రాహూల్‌గాంధీ మేడిగడ్డ సందర్శనకు అనుమతి ఇస్తుందా లేదా వేచిచూడాలి.

## తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

### అత్యాధునిక హంగులతో సమీకృత మార్కెట్ రూ.8 కోట్లతో చల్‌గల్ మార్కెట్

### ఎంపి అరవింద్ ప్రెస్‌మీట్స్ పెట్టి తిట్టిపోవుడు తప్పా పైసా తెచ్చింది లేదు

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** 39,25 వార్డులో ఇంటింటి ప్రచారం జగిత్యాల పట్టణంలో బీట్ బజార్‌లో అత్యాధునిక హంగులతో సమీకృత నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మించి రైతులు, ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 39వ వార్డులో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బుధవారం సాయంత్రం సతీమణి రాధిక, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీట్ బజార్‌లో ఏరియాలో 328 మందికి రూ.5 కోట్ల పెన్షన్‌లు 5 కోట్ల బిడి పింఛన్‌లు అందించామని, వంద మందికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చామని, రానివాళ్లకు త్వరలోనే ఇండ్లు ఇస్తామన్నారు. రూ.400 లకే సిలిండర్ అందిస్తామని అన్నారు. అరవింద్ ఎంపిగా గెలిచిన తర్వాత ఒక్క అభివృద్ధి పనిచేసింది లేదు. ఒక్క గ్రామాన్ని సందర్శించింది లేదని, జగిత్యాలకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టి తిట్టిపోవడమే కానీ పైసా తెచ్చిందిలేదన్నారు. ఇప్పుడు కొత్త ట్రెండ్ తీసుకువచ్చాడని, అక్కడి నుండి ఆయన డైరెక్షన్ చేస్తే ఒక్కడ యాక్షన్ నడుస్తుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని, ముఖ్యంగా జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి దీవించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్‌లు సమిండ్ల వాణి శ్రీనివాస్, ఆరుముళ్ల నర్సమ్మ, పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, నాయకులు బండారి విజయ్, చిక్కుల భూమయ్య, విజయ్, జిల్లా గంగాధర్, రాజమౌళి, జంబర్తి శంకర్, ఆసిఫ్, గుమ్ముల అంజయ్య, కౌన్సిలర్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ కో ఆర్డినేటర్‌గా కాసాని గంగాధర్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన కాసాని గంగాధర్‌ను బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ కో ఆర్డినేటర్‌గా కాసాని గంగాధర్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేందర్, ప్యాక్స్ చైర్మన్ల ఫోరం జిల్లా అధ్యక్షులు డా. సుంకిసాని రాజసుమన్‌రావు, బిఆర్ఎస్‌పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, రాఘువపట్నం గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతిగౌడ్, ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ కొలగాని జలేందర్‌ముదిరాజ్, సర్పంచ్ బలుసాని సుజాత-రాజుకుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త చంద్రయ్య, యూత్ అధ్యక్షులు వొరుగంటి మనిసాయి, బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు ప్రముఖ పొలిటికల్ అనలిస్ట్ కదారి రమేష్ పాల్గొని అభినందనలు తెలియజేశారు. కసాని గంగాధర్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద కుటుంబాలకు న్యాయం

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద కుటుంబాలందరికీ న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్‌లో కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడారు. రామగుండం ప్రాంతానికి శాసన సభ్యుడు ఓపెన్ కాస్ట్ మైన్ తీసుకు వచ్చి బొందల గడ్డగా చేశాడని అన్నారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేదని ఆరోపించారు. నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాడని, దళిత ద్రోహిగా కెసిఆర్ నిలిచారని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు లేక మన బిడ్డలు ప్రాణాలు తీసుకుంటు న్నారని అన్నారు. ఓపెన్ కాస్ట్ ఏర్పాటు వలన ప్రజలు రోగాల పాలువు తున్నారని, రామగుం డంలో మెడికల్ ఎమర్జెన్సీ పెట్టాల్సి ఉందని అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తరువాత మీ డివిజన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. దాదాపు 25 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పాతపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే అవినీతిమయంగా చేశాడని, దళిత బంధు, బిసి బంధు, ఉద్యోగాలు అమ్ముకున్నాడని అన్నారు. మీ బిడ్డల భవిష్యత్ బాగుండాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, భారీ సంఖ్య ప్రజలు పాల్గొన్నారు.

## బాలబాలికల వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న సిరిసిల్ల విద్యార్థులు

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలంలోని ఆకునూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు హోరాహోరిగా జరిగినప్పటికి బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సిరిసిల్ల విద్యార్థులు, ద్వితీయ బహుమతి జగిత్యాల విద్యార్థులు సాధించారు. బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సిరిసిల్ల విద్యార్థినీలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈవో వెంకట నరసింహ రెడ్డి మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహనికి దోహదపడుతాయని అన్నారు. క్రీడలు విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని గెలుపోటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి పోతన శ్రీనివాస్, సిరిసిల్ల ఎస్‌జిఎఫ్ కార్యదర్శి దేవత ప్రభాకర్, జగిత్యాల ఎస్‌జిఎఫ్ కార్యదర్శి రామ్ నాయక్, టిజి పెటా జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య, టిఎస్ పేటా జిల్లా అధ్యక్షులు అంతడుపుల శ్రీనివాస్, పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి, మండల కార్యదర్శి కర్ర వెంకట రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు భక్తు రాజ్ కుమార్, గిట్టబొయిన శ్రీను, హనుమంతు శ్రీనివాస్ రావు, కె. లక్ష్మణ్, రవీందర్, విష్ణు, రమేష్, రూపా రాణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను హత మార్చిన భార్య

**- అరెస్ట్ వివరాలను వెల్లడించిన పోలీసులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఈ నెల 29న రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన లావుడియా మధూకర్ హత్య కేసులో నిందితులను పోలీసులు 48గంటలు తిరక్క ముందే పట్టుకున్నారు. ఈ మేరకు రామగుండం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస రావు అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హత్యకు గురైన మధూకర్ భార్య లవుడియా నునసవత రమ, మల్హార్ రావు మండలం మల్లయ్యపల్లికి చెందిన దరావత్‌గ గోవర్ధన్, నాచారంకు చెందిన కోట లక్ష్మణ స్వామి, ఖాసీంపల్లికి చెందిన కర్నె నాగరాజులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మల్యాలపల్లి సబ్ స్టేషన్‌కు సమీపంలో ఈ నెల 29న రాత్రి సమయంలో మెయిన్ రోడ్డు పక్కన సైడ్ కెనాల్‌లో ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడనే సమాచారం మేరకు రామగుండం ఎస్ఐ వెంకటేష్, సిఐ చంద్రశేఖర్ గౌడ్‌తో కలిసి తాను హుటాహుటిన అక్కడికి చేరుకొని విచారణ చేపట్టిన ఆనవాళ్ల కోసం ప్రయత్నం చేయడం జరిగిందని, చనిపోయిన వ్యక్తి లావుడియా మధూకర్‌గా గుర్తించి, అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మృతుడి భార్య లావుడియా నుసవత్ రమ తన అక్రమ సంబంధానికి అడ్డు తొలగించుకోవాలని తన ప్రియుడు గోవర్ధన్, మరో ఇద్దరితో కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్లుగా విచారణలో వెల్లడైందని తెలిపారు. ముందుగా వీరు అతన్ని హత్య చేసి, దాన్ని ప్రమాదంగా సృష్టించే ప్రయత్నం చేశారని, అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, విచారణ చేపట్టిన అనంతరం హత్యగా తేలినట్లు గుర్తించి, వీరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం సిఐ చంద్రశేఖర్, రామగుండం ఎస్ఐ వెంకట్ ఉన్నారు.

## వేగవంతంగా మరుగుదొడ్ల మరమ్మత్తులు

**- స్టేషన్ మెనేజర్ కెఆర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి బస్టాండ్‌లోని మరుగుదొడ్లు తాత్కలికంగా మరమ్మత్తులు జరుగుతున్నాయని, ప్రయాణికులు సహకరించాలని, వెనుక వైపు ఉన్న పైప్‌లైన్ లీకేజీ అవడంతో దాని వల్ల దుర్వాసన గురైన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ముందస్తు గమనించి వెంటనే మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని స్టేషన్ మెనేజర్ కెఆర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఎందరో ఆధ్యాత్మిక రత్నాలు పుణ్యభూమిలో వెలసినారు

**- శ్రీ సత్యసాయి ధ్యానమండలి**

**యోగా మండలి యోగా శిక్షణ ఇచ్చిన బిక్షమయ్య గురూజీ**

ఓదెల, ప్రభాత వార్త:



ఎందరో ఆధ్యాత్మిక రత్నాలు పుణ్యభూమిలో వెలసినారని శ్రీ సత్యసాయి ధ్యానమండలి యోగా మండలి యోగా శిక్షణ ఇచ్చిన బిక్షమయ్య గురూజీ పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో సదాశయ ఫౌండేషన్ పిలుపు మేరకు పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత అంతర్ముఖం యోగ శిక్షన కార్యక్రమాన్ని పూజ్యా శ్రీ బిక్షమయ్య గురూజీ తో పాటు మాజీ సర్పంచ్ ఆకుల మఎహేందర్ జ్యోతిని ప్రజ్వలించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బిక్షమయ్య గురూజీ మాట్లాడుతూ.... భారతదేశ క్రీస్తు పూర్వం 6వేల సంవత్సరాల నుండి తపో భూమిగా కర్మభూమిగా పవిత్ర భూమిగా పిలువబడుతుంది. ఎందరో ఆధ్యాత్మిక రత్నాలు ఈ పుణ్య భూమిలో జన్మించి సృష్టికి ప్రతి సృష్టిని చేశారు. ఎన్నో అద్భుతాలను ప్రదర్శించారు. మానవుడే మాధవుడని నిరూపించారు. భగవంతుని ఆదేశాలకు అనుగుణంగా ముందు ఒక సంకల్పం ఏర్పడుతుంది. మూడు ప్రక్రియలకు మూల కర్త పరబ్రహ్మ స్వరూపులైన దత్తాత్రేయుల వారు ఎందుకంటే బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురు అంసపూర్ణమే దత్త ప్రభలు మాత్రమే పరిపూర్ణం వంటి దత్తాత్రేయుల వారి వంశంలో శ్రీపాద వల్లభులు నృసింహ సరస్వతి మాణిక్య ప్రభువులు అక్కలకోట మహారాజులతో సహ షిరిడి సాయి సత్య సాయిలు కూడా అవతరించడం జరిగింది. అందువల్ల పరిపూర్ణ స్వరూప్ లైన్ దత్తాత్రేయుల వారిని అదే విధంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారి 108 అష్టోత్తర శతనామావళి వారితోపాటు పాల్గొన్న ప్రజలతో సుతించారు. అలాగే గురుపాదుక స్తోత్రాలు దివ్య సంకల్ప జ్ఞాన యజ్ఞం మొదలగు వాటితో పాటు ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలనే సత్సంకల్పముతో ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం వలన మనిషి ఆరోగ్యంగా ఉండుటకు, సమగ్ర వ్యక్తిత్వ వికాసం ఆచరించాలని అనంతరం ఆయుర్వేదిక ఉచిత మందులు ఆందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ భీష్మాచారి, సంపత్, గురూజీ క్యాతం మల్లేశం, మెరుగు సదానందం, మెరుగు సారంగం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, భక్త బృందం పాల్గొన్నారు.

## రుద్రంగి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 మందికి ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షలు

రుద్రంగి, ప్రబాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరా చౌక్ లో ఉదయం 6 గంటల నుండి 7.30 వరకు దాదాపు 150 మందికి డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది. ఇందులో 15 మందికి కొత్తగా డయాబెటిక్ నిర్ధారణ అయినందున వారిని ఆసుపత్రిలో చెక్ చేసుకోవలసిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో 320 లయన్స్ జిల్లా క్యాబినెట్ మెంబర్ లయన్ తిపిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఈరోజుల్లో అన్ని అనారోగ్యాలకు మూల కారణం డయాబెటిక్ అని, అందరూ జాగ్రత్తగా ఉంటూ ఆరోగ్య నియామాలు పాటించాలని అన్నారు. రుద్రంగి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మంచె రమేష్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు శారీరక శ్రమ కల్గించే పనులు లేదా ఉదయం వేళ నడకను దినచర్యగా పెట్టుకోవాలని, మితంగా అన్నం తీసుకుంటూ సరైన ఆహార నియామాలు పాటించాలఅన్నారు. ప్రతి రోజు వివిధ ప్రాంతాల్లో నవంబర్ నెల మొత్తం రోజులు పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ బండి యాదగిరి, కోశాధికారి లయన్ కోమిరే శంకర్, మాజీ అధ్యక్షులు లయన్ అంబటి శంకర్, లయన్ కర్ణవత్తుల దేవేందర్ రావు, లయన్ గొడికర్ హీరోజీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లికి మంద కృష్ణ మాదిగ రాక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్ఎస్ గార్డెన్‌లో నేడు గురువారం రాత్రి 8గంటలకు నిర్వహించే ఎంఆర్‌పిఎస్ సదస్సుకు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎఫ్ మండల ఇన్‌ఛార్జి మంద రవి కుమార్ మాదిగ తెలిపారు. సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మాదిగలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పెద్దపల్లి మండలం బొంపల్లి, బ్రాహ్మణపల్లి, రాగినేడు, కురుమపల్లి, అప్పన్నపేట, బంధంపల్లి, రాఘవాపూర్, గొల్లపల్లి, దేవునిపల్లి, అందుగులపల్లి గ్రామాల్లో బుధవారం సమావేశాలు నిర్వహించి, సదస్సు విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గొల్లపల్లి, అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాల అధ్యక్షులుగా పురుషోత్తం, మాటూరు ఓదెలు, గుర్రపు అంజయ్యలను నియమించారు. ఈ కార్యక్రమంలో బచ్చలి రజనీ కాంత్, మంతిని చందు, సింగల్ విండో చైర్మన్ గోపాల్, మామిడిపల్లి బాపయ్య తదితరులున్నారు

# కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి

- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- కాంగ్రెస్‌లో చేరిన 250మంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

రాయికల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కలిసి కట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ, జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి, పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా కృషి చేయాలన్నారు. గడప గడపకు ఆరు గ్యారంటీ పథక ఆలను అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డు నిరంతరం జారీ చేస్తామన్నారు. ఉగాది పండుగ నుండి కళ్యాణ లక్ష్మీ రూ. లక్షతో పాటూ నవ వధువుకు తులం బంగారం కానుకగా ఇస్తామన్నారు. సిలెండర్ రూ. 5వందలకే ఇస్తామని, కేసీఆర్ దొరకు ఇప్పుడు జ్ఞానోదయమై రూ. 4వందలకే ఇస్తామని అంటున్నాడని ఎద్దేవా చేశారు. వయస్సులో నిమిత్తం లేకుండా వివాహమైన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇస్తామని, ఉమ్మడి రాష్ట్రంలో బీడీ పీఎఫ్ ఉన్న వారికి పెన్షన్ ఇవ్వడం వివక్ష కాదయని, తెలంగాణ వచ్చిన తర్వాత పీఎఫ్ ఉన్న బీడీ కార్మికులకు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులందరికీ రూ. 4వేల పెన్షన్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని, కేసీఆర్ అన్ని బంద్ చేసి కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సన్నబియ్యంతో పాటూ తొమ్మిది రకాల సరుకులు అందజేస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో రాయికల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ ఆస్పత్రి భూమి ఆక్రమణకు గురైతే బీఆర్ఎస్ నాయకులకు సోయిలేదన్నారు. ప్రభుత్వ భూమి రక్షణ స్థానికులు, కాంగ్రెస్‌పార్టీ కంకణం కట్టుకొని, పోరాటం చేస్తుందన్నారు. రాయికల్‌లో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని, అల్లీపూర్‌కు మంజూరైన గురుకుల పాఠశాలను తిరిగి అల్లీపూర్‌లోనే ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగు దశాబ్దాలుగా గెలిచినా, ఓడినా ప్రజల మధ్యే ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నానని జీవన్‌రెడ్డి అన్నారు. ప్రతి పల్లె నుండి స్వచ్ఛందంగా తరలిరావాలని, నామినేషన్ రోజు కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయ చేయాలన్నారు. అనంతరం రాయికల్ పట్టణం నుండి 150మంది, అయోధ్య,ఉప్పుమడుగు గ్రామాల నుండి 100మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రావు, గోపి రాజరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.




## ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ నెల 4న కరీంనగర్‌లో నిర్వహించే ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు పేట భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బహుజన వర్గాల హక్కుల సాధనకై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సకల జనులు కలిసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అందాల్సిన సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు అందడం లేవన్నారు. రాజ్యాధికారంలో వాటా ఇంకా కొన్ని కులాలకు అందని ద్రాక్షలా మారిందని, వాటి హక్కుల సాధనకై ఐక్య ఉద్యమమే శరణమన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న శక్తులను ఎదురుకునేందుకు ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- అడవి శ్రీరాంపూర్‌లో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామం బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో పలువురు చేరారు. సినీ గాయకులు గోస్కుల కొంరయ్య కుమారుడు, బిఆర్ఎస్ పార్టీ కళాకారుల సంఘం నియోజక వర్గ ఉపాధ్యక్షులు గోస్కుల రమేష్, జనసేన పార్టీ ముత్తారం మండల అధ్యక్షులు సట్ల సతీష్, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బర్ల శివ కాంగ్రెస్‌లో చేరగా, వారికి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్ద బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి అనవేన తిరుపతి, అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య, మూగ రవీందర్, కలవేన సదయ్య తదితరులున్నారు.

## దివ్యాంగునికి స్వచ్ఛంద సంస్థ చేయూత

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు పాతగంటి చంద్రశేఖర్ కు స్వయం ఉపాధి పనిలో భాగంగా ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ హోప్‌ఫర్ స్పందన ఉపాధ్యాక్షులు లక్ష్మీనరసింహం సుష్మదీప్తి ఆర్థిక సహకారంతో లక్షా ముప్పై వేల రూపాయల వ్యయంతో కిరాణం షాపును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు సంస్థ ప్రతినిధి గజ్జెల అశోక్ కిరాణం షాపును ప్రారంభించి మాట్లాడారు. తమ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల కుటుంబాలకు ఉపాధి కల్పించడంతో పాటు వారి స్వయం కృషితో ఎదగడానికి ఎంతగానో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. రాబోయే రోజుల్లో మండలంలోని వికలాంగులకు కిరాణం షాపు వంటి ఉపాధి మార్గాలకు ఆర్థిక సాయం అందించడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందని, సంస్థ కల్పించే సదవకాశాన్ని ప్రతి దివ్యాంగుడు, వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని గజ్జెల అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నవీన్ కుమార్, అనిల్ కుమార్, మహేష్, ప్రణయ్, రాజ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.



సోనియా గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ గ్యారెంటీలపై ముత్తారం మండలంలోని శుక్రవారంపల్లె, ఖమ్మంపల్లి, సందరెల్లి, ముత్తారం, సీతంపల్లె గ్రామాల్లో మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద కౌలు రైతుకు 15వేలు, రైతు కూలీలకు 12వేల రూపాయలు, వరి పంటకు బోనస్‌గా 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇంటి పథకం కింద 5లక్షలు అందించనున్నామని తెలిపారు. అదేవిధంగా యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత ఫించన్ కింద ఆసరా పెన్షన్ 4వేల రూపాయలకు పెంచడం జరుగుతుందని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఈ సారి కాంగ్రెస్ ప్రజలు అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మండల ఓబిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కొలిపాక శంకర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్, కాంగ్రెస్ నాయకులు బగ్గని శ్రీనివాస్, వర్ష ఓదెలు, గంగుల రాజలింగు కూరాకుల పర్వతాలు, గంగుల కుమార్, మామిడి దుర్గయ్య తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ఎన్‌పిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ అంతరాయం ఏర్పడుతుందని, 11 కెవి ముత్తారం టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా ఈ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ గెలుపుకై ప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 14వార్డుల కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ గెలుపుకై మున్సిపల్ ఛైర్మెన్ అన్నం లావణ్య ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళ సంక్షేమం కోసం ఎన్నో పథకాలు కల్పించి, మహిళలకు అండగా నిలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మహిళలంతా పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. అనంతరం పట్టణంలోని 17వ వార్డుకు చెందిన ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బీటి స్వరూప, కౌన్సిలర్స్ సుల్తానా బేగం, బలిజ పద్మ, కోఆప్షన్ సభ్యురాలు రేంజర్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండల పరిధిలోని కొట్ల నర్సింహులపల్లి, ముప్పిడినర్సయ్యపల్లి, గ్రామాలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపులో దివ్యాంగులదే ప్రధాన పాత్ర

**ఎమ్మెల్సీ ఎల్.రమణ**

**కాంగ్రెస్ బిజెపిలవన్నీ అబద్ధాలే**

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**బిఆర్ఎస్ పాలనలో దివాంగ్యుల అభివృద్ధి**

**తెలంగాణ ర్త్రాష వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ గెలుపులో దివ్యాంగులదే ప్రధాన పాత్ర అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు.జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జగిత్యాల నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మాజీ మంత్రి రాజేశంగౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్న సర్కార్ కెసిఆర్ సర్కారని,వచ్చే ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచుతామని ప్రకటించిన దమ్మున్న సిఎం కెసిఆర్ అన్నారు.రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం,రూ.400లకే సిలిండర్ అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టామన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వంద సీట్ల గెలుపులో దివ్యాంగులదే కీలకపాత్ర అని,ఈవిఎంలలో కారు గుర్తును పోలిన ఇతర గుర్తుల విషయంలో జాగ్రత్త వహించాలని,కారు గుర్తును గుర్తించి ఓటు వేసి డా.సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.సేవ చేసేందుకే ఉన్నా సేవాగుణం నా రక్తంలోనే ఉంది. రాజకీయాల్లోకి రాకముందే రోటరి క్లబ్,లయన్స్ క్లబ్,ఐఎంఎ వంటి సంస్థల ఆధ్వర్యంలో సేవలందించానని,అందరూ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెబుతారని,కానీ నేను 30 ఏండ్లు ప్రజలకు సేవా చేసిన తర్వాతనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. సేవతోనే బిఆర్ఎస్ టికెట్ వచ్చిందని రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే అవకాశాన్ని జగిత్యాల నియోజకవర్గ ప్రజలు అందించడం వరమన్నారు.పేదలకు సేవ చేసే వారే నిజమైన సేవకులని,రైతుబంధు, దళితబంధ,కళ్యాణలక్ష్మి,షాదిముబారక్,ఆసరా,దివ్యాంగులు,బిడి,ఒంటరి మహిళలకు పింఛన్‌లు, గురుకులాలు,మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజల ఆత్మబంధువుగా మారాడన్నారు.బిజెపి వాళ్లు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, ఆడబిడ్డల పెండ్లికి లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ నాయకలు ఎవరూ చెప్పకున్నా మాత్రం జీవన్‌రెడ్డి తులం బంగారం ఇస్తామంటూ ప్రచారం



చేస్తుండని,ఆయన జేబులో నుండి ఇస్తాడా ఇప్పటికే పెన్షన్ రూ.4 వేలు ఇస్తుంద్రు ఇంక కాంగ్రెస్ వాల్లు ఇచ్చేదేంది అని వాసుదేవరెడ్డి అన్నారు.రాష్ట్రంలో సిఎం కెసిఆర్ దివ్యాంగులకు ఇప్పటికే పెన్షన్ రూ.4 వేలు అందిస్తున్నారని,రానున్న ప్రభుత్వంలో రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇస్తుంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.4 వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు లంకదాసరి శ్రీనివాస్,ఉపాధ్యాక్షులు అజ్గర్ మహమ్మద్ ఖాన్,జిల్లా బిఆర్ఎస్ ముఖ్య సలహాదారు బండి సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీధర్,గొడిసెల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్,నాయకులు సంజీవరావు,హరి అశోక్‌కుమార్, సతీష్‌రాజ్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు, ముఖ్య నాయకులు,దివ్యాంగులు పాల్గొన్నారు.

---

# ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




ఎలాంటి ఇబ్బందులు లేకుండా,నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా సెర్ప్ మార్కెటింగ్ అధికారి జెడి.మల్లేశం అన్నారు.మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల కొనుగోలు కేంద్రాల సిబ్బందికి,కమిటీ సభ్యులకు టాబ్ ఎంట్రీపై శిక్షణ తరగతులకు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ సీజన్‌లో కొత్త యాప్ ద్వారా రైతు పేరు,తెచ్చిన ధాన్యం,తూకం,సంచులు,ఆ రైతు ధాన్యం ఎప్పుడు ఏ ట్రక్‌లో వెళ్లింది.మిల్లు వద్ద ఎప్పుడు అన్లోడ్ అయింది తదితర వివరాలను ఆన్‌లైన్‌లోనే నమోదు చేయడం వల్ల ధాన్యం వివరాలు కనిపించే అవకాశం ఉన్నదని,ఒక విధంగా రిజిస్టర్‌లో మ్యాన్వల్‌గా ఎలా వ్రాసుకుంటామో అదే రిపోర్ట్ ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని,ఆ తర్వాత యధావిధిగా చెల్లింపులు అనేది ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని,కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని,అలాగే రైతులు కూడా తమ పేరు నమోదు చేసుకునేటప్పుడే పట్టాపాస్ బుక్ బ్యాంక్ పాస్ బుక్,ఆధార్‌కార్డు జిరాక్స్ పేపర్స్ నిర్వాహకులకు తప్పనిసరిగా ఇవ్వాలని, వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యత ప్రమాణాలు సర్టిఫై చేసిన తర్వాతనే నిర్వాహకులు నిబంధనల ప్రకారం తూకం వేయాలని అన్నారు.అలాగే ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటింగ్ పాల్గొనేలా గ్రామ ఐక్య సంఘాలు,సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించి ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలని అన్నారు.మండల ఎపియం వి.గంగాధర్,జిల్లా సివిల్ సప్లయ్ టెక్నిషియల్ కళ్యాణ్,మండల సమాఖ్య అధ్యక్షురాలు యం.సత్తవ్వ,సిసిలు గంగారాం, పి.విద్యాసాగర్,పి.మరియు, యం.మంగ, జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల కొనుగోలు కేంద్రాల సిబ్బంది,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి చిన్నారుల వరస విరాళాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జీవన్‌రెడ్డి టిఆర్‌నగర్ ప్రచారంలో భాగంగా ఓటుకు నేను డబ్బులు ఇవ్వడం కాదు మీరే నాకు ఒక్కొక్కరు కనీసం రూ.100 ఇవ్వాలని కోరారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరిక మేరకు మొదట కోరుట్ల మండలం ఎకిన్పూర్ గ్రామానికి చెందిన నరేష్.ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యాక్షుడు విజయ్,చల్‌గల్ గ్రామానికి చెందిన శ్రీనిత్య.బుధవారం పోరండ్ల గ్రామానికి చెందిన జస్విక తాను రాఖీ పౌర్ణమికి దసరా పండగకి వచ్చిన డబ్బులు దాచుకొని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి విరాళంగా అందజేశారు.బావోద్వేదానికి గురి అయిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నా అభ్యర్థనను మన్నించి నా ఎన్నికల ఖర్చుకి సహాయం చేస్తున్న వారికి చిన్నారులకు ధన్యవాదాలు తెలిపారు.

# టిఫిన్ సెంటర్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్నికల ఇంచార్జీ రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత బంగారు తెలంగాణ నిర్మాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిరంతరం సాగే సంక్షేమ పథకాలను జగిత్యాల మున్సిపల్ పరిధిలోని ఒక చాయ్ హోటల్,జొన్న అంబలి,పాయింట్ వద్ద ఉన్నటువంటి స్థానిక ఓటర్లను కలిసి వివరిస్తున్నా జగిత్యాల ఎన్నికల ఇంచార్జి మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్.ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.



## జగిత్యాల వార్త

# సామాజిక న్యాయానికై న్యాయవాదుల వేదిక అధ్యక్షులుగా మహేంధర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





సామాజిక న్యాయం కోసం న్యాయవాదుల వేదిక అధ్యక్ష,కార్యదర్శులుగా వడ్లకొండ మహేంధర్,అల్లే పురుషోత్తం ఎన్నికయ్యారు.బుధవారం న్యాయవాదుల ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన సమావేశంలో ప్రజల అవసరాలు,ఉచిత న్యాయ సలహాలు వంటి అంశాలపై న్యాయవాదుల్లో చర్చ జరిగిందన్నారు.ఇదే సమయంలో ఒక కార్యవర్గం ఏర్పాటుకు ప్రతిపాదన రాగా ఇందులో సామాజిక న్యాయానికై న్యాయవాదుల వేదిక ఏర్పాటు కాగా ఇందులో అధ్యక్షులుగా వడ్లకొండ మహేంధర్,ప్రధాన కార్యదర్శిగా అల్లే పురుషోత్తంలు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి నక్కల సంజీవరెడ్డి తెలిపారు.మిగతా కార్యవర్గంలో ఉపాధ్యాక్షులుగా రాగం రమేష్,నిర్వహణ కార్యదర్శిగా తిట్ల అరుణ్,కోశాధికారిగా గణేష్,కార్యవర్గ సభ్యులుగా కొలిపాక కరుణాకర్,గుగ్గిళ్ల రాజేంధర్,భూస విశ్వదత్తు,దులూరి సాయి,మధులను ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు.ఈ వేదిక ఏర్పాటు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**శంకర్‌రావుపేట్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సుద్దాల మహేష్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శంకర్‌రావుపేట్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షుడు సుద్దాల మహేష్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు.మరోసారి ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్లు డా.రాజసుమన్‌రావు,వెంకట మాధవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శిలు మారంపెల్లి బాబు,చౌటుపల్లి తిరుపతి,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,యూత్ కన్వీనర్ రామచందర్‌రెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి,ఎంపిటిసి గోలి లక్ష్మి,గంగారెడ్డి,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులు మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి

**-బిఆర్ఎస్ పాలనలో జరిగింది అవినీతి... అభివృద్ధి కాదు**
**-కాంగ్రెస్ పాలనలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభం**
**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నియోజకవర్గ అభివృద్ధి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే జరుగుతుందని బిఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందే తప్ప అభివృద్ధి ఎక్కడ కనబడటం లేదని అలాగే ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పున:ప్రారంభిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. బుధవారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ బొల్లం కృష్ణవేణితో పాటు 10మంది వార్డు సభ్యులు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు, వివిధ సభ్యులు, అన్ని కులాల సంఘ సభ్యులు అన్ని పార్టీలను వదిలి 4000మంది జువ్వాడికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జువ్వాడిని ముత్యంపేట గ్రామంలోకి ఆహ్వానించి గ్రామ పొలిమర నుండి ఆయనకు మహిళలు మంగళహారతులిచ్చి ఆహ్వానించగా నాయకులు, గ్రామస్థులు మేళతాళాలతో సుమారు మూడు కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి గ్రామంకు స్వాగతం పలికి గ్రామ నడిబొడ్డున గజమాలతో సన్మానించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ గ్రామానికి చెందిన మాజీ మంత్రి దివంగత వర్దినేని వెంకటేశ్వర్‌రావు ఇక్కడ ప్రభుత్వ రంగంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని నిర్మించారని ఆ మహనీయుడి కలను నెరవేర్చాలంటే అంటే షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించాలని అందుకు తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభిస్తానని ఇందుకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కూడా హామీ ఇచ్చారాని ఇట్టి హామీ ఎన్నికల మెనిఫెస్టోలో కూడా చేర్చినట్లు తెలిపారు. ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఈ ప్రాంతం రైతాంగం బాగుపడాలనే షుగర్ ఫ్యాక్టరీని నిర్మించారని, అలాగే కోరుట్లలో స్వర్గీయ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు పశువైద్య కళాశాల ఏర్పాటు చేయించారాని తెలిపారు. కోరుట్లలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఇంజనీరింగ్ కళాశాలను ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఇక్కడి నుండి తరలించుకుపోయి హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకుంటున్నాడని లాభాలు అర్జిస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ బిజెపి, బిఆర్ఎస్‌లు స్వలాభాల కోసం కృషి చేసే పార్టీలని దుయ్య బట్టారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, వాకిడి సత్యంరెడ్డి, జలపతిరెడ్డి, గొల్లపల్లి రామగౌడ్, బొల్లం ప్రకాష్, గొడిసెల నర్సయ్య, అల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, నయిం, శశిధర్, కదకుంట్ల సాయి, లక్ష్మారెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌శెట్టి, బాపిరెడ్డి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## లయన్స్‌క్లబ్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికేట్ల అందజేత

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో రెండు నెలల పాటు శిక్షణ పొందిన 30మంది మహిళలకు క్లబ్ గవర్నర్ హనుమాన్ల రాజరెడ్డి బుధవారం అందజేశారు. ఈమేరకు గవర్నర్ మాట్లాడుతూ జిల్లాలో లయన్స్‌క్లబ్ పేదలకు సేవా కార్యక్రమాలు అందించడంలో ముందుంటుందని ఇట్టి సేవలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా రెండు నెలలకు రూ.50వేలకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, కార్యదర్శి ముత్యాల ఆనంద్‌రెడ్డి, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, జడిసి గంగుల మురళి, జిఎల్‌టి కో ఆర్డినేటర్ వద్దేపల్లి శ్రీనివాస్, మహజన్ శివకుమార్, పోలీస్ శ్రీనివాస్, ఆల్‌రౌండర్ గంగాధర్‌లు పాల్గొన్నారు.

## సత్తెక్కపల్లి గ్రామంలో వైభవంగా కార్తీక దామోదర దీపోత్సవం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని సత్తెక్క గ్రామంలో హరే కృష్ణ ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో కార్తీక దామోదర దీపోత్సవం, సంకీర్తన కార్యక్రమంను మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి గ్రామంలోని పలు వీధుల్లో నగర సంకీర్తన భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీమాన్ నరహరి ప్రభూజీ దివ్య ప్రవచనం భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మనగర్ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, సత్తెకపల్లి సర్పంచ్ ఆరెల్ల లక్ష్మి-రాజగౌడ్, మహిళ భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన బిఎస్ఎఫ్ కేంద్ర సాయుధ పోలీసులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పి సంప్రీత్ సింగ్ కోరారు. బుధవారం పట్టణంలో బిఎస్ఎఫ్ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఇట్టి ఫ్లాగ్ పట్టణంలోని డిపో వద్ద జిల్లా ఎస్పి ప్రారంభించగా జాతీయ రోడ్డు గుండా నిర్వహించారు. ఈమేరకు జాతీయ రోడ్‌పై పోలీసు బలగాలు కవాతు నిర్వహించి మనోహర్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవలను విస్తరింపజేయాలి

**-మల్లాపూర్ క్లబ్ సేవలు అభినందనీయం**
**-జిల్లా గవర్నర్ హనుమండల రాజరెడ్డి**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



గ్రామాల్లో లయన్స్‌క్లబ్ సేవలను మరింత విస్తరింపజేయాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ హనుమండల రాజరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్స్‌లో మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గవర్నర్ హనుమండల రాజరెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని, ఇప్పటికే ఏడేళ్ళ నుండి సుమారు 30కి పైగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించి 1500 మంది పెషెంట్లకు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే బాడీ ఫ్రీజర్లు, వైకుంఠదామం, ఆధునిక బెడ్ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ప్రజలకు అందించినట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, కార్యదర్శి తోట రాజరెడ్డి, కోశాధికారి ఇరి జయపాల్‌రెడ్డి, రీజియన్ చైర్మెన్ శివ శ్రీనివాస్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. డిసిఎస్ రమణారెడ్డి, జిఎల్‌టి కో ఆర్డినేటర్ వద్దేపల్లి శ్రీనివాస్, పర్మినెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుంటుక చంద్రప్రకాష్, జోనల్ చైర్మెన్ గంగుల మురళి, మాజీ అధ్యక్షుడు దేవ మల్లయ్యయ, మార్గం రాజేశ్వర్, మహ్మద్ రఫీ, క్యాతం సురేష్‌రెడ్డి, పుప్పాల మహేష్, ముత్యాల రమేష్, కనుక నరేష్, తిప్పర్తి రామకిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వొడితల ప్రణవ్

ఇల్లందకుంట,ప్రభాతవార్త:



ఇల్లందకుంట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు రాములు అనారోగ్యంతో మృతి చెందగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అతని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలె రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, వంగ రామకృష్ణ, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్, సాయిని రవి తదితరులు ఉన్నారు.

## చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు మద్దతుగా ప్రచారం

రుద్రంగి, ప్రభాత వార్త:

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో జడ్‌పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మి నరసింహారావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బంగారు తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిఎం కేసీఆర్ తోని రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి, జమీల బేగం, నాయకులు మంచె రాజేశం, కేసిరెడ్డి నర్సరెడ్డి, చెప్యాల గణేష్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, అంబటి గంగాధర్, బండారి నర్సయ్య, గొళ్ళెం నర్సింగ్, దుబ్బ రవి, బోయిని చంద్రయ్య, మంచె రమేష్, మీసాల అజయ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో రూ.2లక్షల 95వేల నగదు పట్టివేత



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఎన్నికల కోడ్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్, బండలింగాపూర్ అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న తరుణంలో కమ్మర్‌పల్లి నుండి మెట్‌పల్లి వెళ్తున్న ఒక ద్విచక్ర వాహనంలో రూ.1లక్ష50వేల నగదు, మహారాష్ట్ర అమరావతి నుండి కరీంనగర్‌కు వెళ్తున్న ఒక కారులో రూ.1లక్ష 45వేలు మొత్తం కలిపి రూ.2లక్షల 95వేల నగదును పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదుకు ఎలాంటి రశీదు చూపని కారణంగా అటి నగదును సీజ్ చేసి సంబంధితా జిల్లా అధికారులకు అందజేసినట్లు పోలీసులు తెలిపారు.

# దొంగలను ఓడిద్దాం...తెలంగాణను కాపాడుకుందాం

**- గల్ఫ్ కార్మికుల కోసం 5 వేల కోట్లతో ప్యాకేజీ**
**- మన బిడ్డలను రాజకీయంగా చంపకండి**
**- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 01, ప్రభాతవార్త ః



ఈ ఎన్నికల్లో దోపిడి దొంగలను ఓడించి తెలంగాణను కాపాడుకుంటూ బహుజన రాజ్యాన్ని తెద్దామని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుదవారం రాత్రి సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సిరిసిల్ల సింహగర్జన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిఎస్పీ జనాభా నిష్పత్తి ప్రకారం టికెట్లు కేటాయిస్తుందన్నారు. ట్రాన్స్ జెండర్, బుడిగెజం గాల నుంచి మొదలుకొని అన్ని వర్గాల వారికి బిఎస్పీ టెకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. బిజెపి, బిఆర్ ఎస్ పార్టీలు ఒక్కటేనని భయట కొట్టుకుంటున్నట్లు నటిస్తారని తెలిపారు. పాస్‌పోర్టు బ్రోకర్ నకిలీ కరెన్సీ దొంగ లక్ష 15 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినట్లు చూపి గంగల ముంచాడని కెసిఆర్‌పై పరోక్షంగా ఆరోపించారు. సరస్వతి బ్యారేజీ కూడ లీక్ అవుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం లీక్‌ల మయంగా మారిందని దుయ్యబట్టారు. కల్వ కుంట్ల కుటుంబం తెలంగాణ భవిష్యత్తును తాకట్టు పెట్టి భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఎరవల్లి నుంచి చెర్లపెల్లి జైల్ వరకు ఒక రోడ్డు వేస్తామని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముదిరాజ్‌లను అవమానించేలా బిఆర్ఎస్ ఒక టికెటు కూడ ఇవ్వలేదని ఉన్న ఒక ఈటెల రాజేందర్‌ను ఓడగొట్టడానికి హుజూరాబాద్‌లో ఐదారు వందల కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. సిరిసిల్లలో పద్మశాలీలకు టికెటు ఇస్తానని బండి సంజయ్ ప్రకటించారని కానీ కెటిఆర్ గెలువాలని వరంగల్‌కు చెందిన రాణిరుద్రమ రెడ్డికి బిజెపి టికెటు ఇచ్చిందని తెలిపారు. బిఎస్పీ అభ్యర్థులు ప్రజల గొంతుకని డబ్బు, మద్యంకు ఆశపడి మన బిడ్డలను రాజకీయంగా చంపవద్దని ఆయన కోరారు. మన బిడ్డలను చంపుకుంటే ప్రగతి భవన్ దగ్గర కాపాల ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో భూములు ఖబ్జ చేసి అమ్ముతున్నాడని ఆరోపించారు. ఐటి శాఖ మంత్రిగా ఉన్న కెటిఆర్ సిరిసిల్లకు ఇప్పటి వరకు ఎందుకు ఐటి కంపనీ తేలేదని ప్రశ్నించారు. బిఎస్పీ అభ్యర్థులు సిరిసిల్ల అభ్యర్థి పిట్టల భూమేష్, వేములవాడ అభ్యర్థి గోలి మోహన్‌లను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తరువాత గల్ఫ్ కార్మికులను ఐదు వేల కోట్ల ప్యాకేజీతో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దోపిడీ దొంగలకు నిప్పు అంటుకుంటుందని బిఎస్పీ కార్యకర్తలు సైనికుల్లగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డబ్బులు ఇస్తే తీసుకుని ఆ దొంగలను ఓడించి తెలంగాణను కాపాడుకుందమన్నారు. బిఎస్పీ అభ్యర్థులను గెలిపించుకుని బహుజనరాజ్యం తెచ్చుకుందామని ప్రవీణ్ కుమార్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు వరదవెల్లి స్వామి గౌడ్, లింగంపెల్లి మదుకర్, అంకని భాను, ఎనగందుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త



## వాకింగ్ చేస్తూ కాంగ్రెస్‌కే ఓటు వేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభ్యర్ధన

**-బాస్కెట్‌బాల్ ఆడుతూ గోల్స్ కొట్టిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి వాకింగ్ చేస్తూ, విశ్రాంత ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, మహిళలను, ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పాలనలో చేపట్టిన సంస్కరణలు, నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఫీజు రియింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించామని, ఉద్యోగులకు కాంగ్రెస్ పాలనలో అత్యధికంగా మద్యంతర భృతి అందజేశామని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి బాటలు వేశామని, ఇంటింటికి రూ. 200లకే నల్లా కనెక్షన్లు అందించి, ఉమ్మడి రాష్ట్రంలో ఏ జగిత్యాల మున్సిపాటిటీలో లేని విధంగా నిత్యం తాగునీరు నీరు సరఫరా చేశామని గుర్తు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ఎన్నికల్లో ఓడినా గెలిచినా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని అన్నారు.

## ఇంటింటా బిజెపి అభ్యర్థి శ్రావణి ప్రచారం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని స్థానిక 38, 45వ వార్డులలో జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించి భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముద రాజు, లింగంపేట్ రాజన్న, బిజెపి సీనియర్ నాయకులు బడే శంకర్, రంగు రమాదేవి, శేఖర్, మాడిశెట్టి మల్లేశం, బూత్ అధ్యక్షులు సాయి, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన న్యాయవాదులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్. రమణల సమక్షం లో బిఆర్ఎస్‌లో చేరిన సీనియర్ న్యాయ వాది ఎర్ర నర్సయ్య, పులిశెట్టి శ్రీనివాస్, పాండురంగ విట్టల్ శశిధర్, అనుమల్ల భుజంగం పార్టీలో చేరిన న్యాయవాదులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, సీనియర్ న్యాయవాదులు పోతంశెట్టి సతీష్ రాజ్, శ్రీపాల్‌రెడ్డి, భూసారపు శ్రీనివాస్‌గౌడ్, చీటి రామకృష్ణారావు, రామిడి జగన్, చింత శ్రీనివాస్, నాయకులు తొలిప్రేమ శ్రీనివాస్, భిక్షపతి, కిషోర్, మహేష్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 38వ వార్డులో కౌన్సిలర్ దాసరి లావణ్యప్రవీణ్, ఎలుమద్రి కిషోర్, పోతునక మహేష్ ఆధ్వర్యంలో కొల్లూరి సంతోష్, వెంకటసాయి, వారిమిత్రులు 45 మంది బిజెపి కాంగ్రెస్, టిడిపి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అంతకుముందు వార్డులో పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నాయకులు నకుమల్ల లక్ష్మినారాయణ, ధ్యాగల భూమరాజం, తుమ్మల శ్రీనివాస్, యూత్ నాయకులు పవన్, భరత్, వంశీ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపులంతా ఐక్యంగాముందుకు సాగుదాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మున్నూరుకాపులంతా ఐక్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామంలో మున్నూరు కాపు ప్రమాణ స్వీకార మహోత్సవం మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్వాక రాజయ్య, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు గుర్రంపల్లి గ్రామ గౌరవ అధ్యక్షుడి జక్కుల రాజేశం పటేల్, అధ్యక్షుడిగా తొగరి రాజేశం పటేల్, హరి నిర్వహణ అధ్యక్షుడిగా, కార్య నిర్వహణ అధ్యక్షుడిగా కోడూరి సంపత్ పటేల్, ఉపాధ్యక్షుడిగా కొండేటి మధు పటేల్, 40 మంది కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ సదంర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేయించారున. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మున్నూరు కాపుల అభివృద్ధి, ఆత్మ గౌరవం, రాజ్యాధికారం కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అతిథులు పెద్దలందరినీ గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.

## బిజెపిలో యువకులు చేరిక

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు జగిత్యాల రూరల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నలువాల తిరుపతి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతాపార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగారాం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టినేని రమేష్, మండల ఉపాధ్యాక్షులు నాగిరెడ్డి రాజిరెడ్డి, బూత్ అధ్యక్షులు వంగ మధుకర్, బిజెవైయం ఉపాధ్యాక్షులు బొడ్డు మహేష్, మాదాసు శేఖర్, ఆరె రాకేష్, గూడ రాజిరెడ్డి, లక్క రాజిరెడ్డి, పడిగేలా జనార్ధన్‌రెడ్డి, అరె సత్తన్న, గడ్డమీది రాజన్న, జంగ రాజు, గొల్లపల్లి భూమయ్య, అడగట్ల జలేంధర్, నాయకులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## హస్తం... మా నేస్తం అంటున్న వివిధ గ్రామాల ప్రజలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు సర్పంచ్ కనపర్త శ్రీలేఖ ప్రభాకర్ రావు, ఉప సర్పంచ్ కనికి రెడ్డి తిరుపతి, వార్డు సభ్యులు మడుపు శంకరచారి, సుద్దాల లక్ష్మి రాయమల్లు, బొంగోని మమత శ్రీధ ర్, బొంకూరి సారయ్య లక్ష్మి, జూపల్లి అంజిత్ రావుతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బుధవారం వారు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని విజయ రమణా రావు నివాసంలో కాంగ్రెస్‌లో చేరగా, వారికి ఆయన విజయ రమణా రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ముత్యాల లక్ష్మి రాములు, ముత్యాల రంగులు, సమ మల్లయ్య, వెలిచాల మురళీ, మెరుగు ఓదెలు, మెరుగు మల్లయ్య, బండారి పోషాలు, బండారి అశోక్, మెరుగు కొమురయ్య, మెరుగు యశ్వంత్, దాడి నవీన్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులున్నారు.

# కొంగు చాచి.. ఓటు అడుగుతున్న.. ఒక్క అవకాశం ఇవ్వండి

- నాడు భర్త ప్రాణాల కోసం సావిత్రి.. నేడు భర్త రాజకీయ గెలుపు కోసం శాలిని

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నాడు త్రేతయుగంలో సావిత్రి యమధర్మరాజు వద్ద "దీర్ఘ సుమంగళిభవ.. సత్ సంతాన యోగ్యత సిద్ధిరస్తు.." అంటూ యమధర్మరాజుచే దీవించబడింది. ఆ తదుపరి కొంత సమయం గడిచిన తర్వాత సావిత్రి భర్త ఆయువు తీరిపోవడంతో యమధర్మరాజు ఆమె భర్తను తీసుకువెళ్తుండగా అడ్డుగా వచ్చిన సావిత్రి నా భర్తకు ప్రాణభిక్ష పెట్టండి స్వామి అంటూ ప్రాధేయపడింది.. అలా చేయడం సృష్టికే విరుద్ధమంటూ యమధర్మరాజు చెప్పడంతో మహాప్రభు ఇందాకనే కొద్ది సేపటి క్రితం.. దీర్ఘ సుమంగళి భవ.. సత్ సంతాన యోగ్యత సిద్ధిరస్తు అంటూ దీవించావు. అది మరిచిపోయావా.. ఇది ధర్మమా.. అనడంతోనే యమధర్మరాజు ఆచేతన స్థితిలో ఆమె భర్తను వదిలిపెట్టి వెళ్లిన సంఘటనలో ఆనాడు సావిత్రి భర్త ప్రాణాలను కాపాడుకుంది.. నేడు ఈ కలియుగంలో రాజకీయంలో ప్రజాసేవ చేస్తామంటూ 15ఏళ్లుగా హుజూరాబాద గడ్డపై పుట్టి పెరిగిన మేము మీ కుటుంబంలో సభ్యులంగా ఉంటున్నాము. ఒక్కసారి నా భర్తకు ఓటు వేయండి అంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డి కొంగు చాచి ఓట్లు అభ్యర్థించిన సంఘటన హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలను ఆలోచనలో పడవేసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్, హుజూరాబాద్ మండలాలలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డిలు సుడిగాలిలా పర్యటించారు. శనిగరం గ్రామంలో శాలినిరెడ్డి మాట్లాడుతూ మేము హుజూరాబాద్ గడ్డపై పుట్టి పెరిగిన బిడ్డలం.. నా తల్లిగారు, నా అత్తగారు రెండు ఇక్కడే.. నా భర్త 15సంవత్సరాలుగా మీ అందరి కుటుంబాలతో మమేకమై శుభ, ఆశుభ కార్యక్రమాలలో, కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ, మీ వెంటనే ఉంటున్నారు. పెద్ద మనుస్సుతో మీకు రాజకీయంగా సేవ చేసుకునే అవకాశం కల్పించండి అంటూ తన కొంగు చాచి రెండు చేతలతో ఓటర్లకు దండం పెడుతూ ఓట్లు అడిగిన సంఘటన అన్ని వర్గాల ప్రజలను ఆలోచింపజేసింది. హుజూరాబాద్‌లో ఒక్కసారి నియోజకవర్గ ప్రజలకు తనకు చేతనైన సేవ చేయలన్నది నా భర్త కౌశిక్‌రెడ్డికి మొదటి నుండి ఉన్న ఆశ.. ఒక్కసారి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే.. అక్కడ ముఖ్యమంత్రిగా కేసిఆర్, ఇక్కడ ఎమ్మెల్యేగా కౌశిక్‌రెడ్డి ఉంటే హుజూరాబాద్ అభివృద్ధి ఎలా ఉంటుందో మీరంత ఊహించుకోండి అంటూ శాలిని రెడ్డి అభివాదం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర బిఆర్ఎస్ కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మున్సిపల్ ఛైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, జెడ్పిటిసి కళ్యాణిలక్ష్మరావు, ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, సింగిల్‌విండో ఛైర్మన్లు సంపత్‌రావు, ఇంద్రాసేనారెడ్డి, సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణరావు, సతీష్‌రెడ్డిలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



# విద్యార్థి, యువజన సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్



**వేములవాడ, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే యువజన సమ్మేళనం కార్యక్రమ సన్నాహకల్లో భాగంగా బుధవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావులు విద్యార్థి, యువజన విభాగం నాయకులతోచర్చించారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసేందుకు విద్యార్థి, యువజన విభాగం నాయకులు కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పి ఛైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, కౌన్సెలర్ నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మంద రాజేందర్, వనపట్ల సందీప్ రెడ్డి, నరేష్ పటేల్, అజయ్, పోతు అనిల్, బూర రాజశేకర్, ముష్టం జీవన్ గౌడ్, కడతాల వెంకటేష్, జిల్లా రాజు, ఉపేందర్, రాజేష్, చక్రాల వేణు, కస్తార్ల అరుణ్ కుమార్, పర్వతాల అంజి, దిలీప్ తదితరులున్నారు.

# ఎన్నికల నిర్వాహణకు ఏర్పాటు సిద్ధం

- కోరుట్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రాజేశ్వర్

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.రాజేశ్వర్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కోరుట్లలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల కమీషనర్ మార్గదర్శకాల ప్రకారం నియోజకవర్గ వ్యాప్తంగా మోడల్ కోడ్‌ని అమలు చేస్తున్నామన్నారు. ఈ నెల 3వ తేది నుండి నోటిఫికేషన్ ప్రకటించిన నామినేషన్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నామినేషన్‌ల స్వీకరణ ఆర్డీఓ కార్యాలయంలో జరుగుతుందని, నవంబర్ 10వ తేది వరకు నామినేషన్ల స్వీకరణకు తుది గడువు ముగుస్తుందన్నారు. నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదన్నారు. నవంబర్ 30న పోలింగ్ నిర్వహించబడుతుందని, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుపుతామన్నారు. నామినేషన్లు ఏ విధంగా ఫైల్ చేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అన్ని రాజకీయ పక్షాలు, అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును నమోదు చేయాలని, అభ్యర్థుల ఖర్చుల వివరాలప అధికారికంగా షాడో రిజిస్టర్‌ని నిర్వహిస్తామన్నారు. ప్రచార కార్యక్రమంలో ముద్రించే ఫ్లెక్సీలు, పోస్టర్స్, సోషల్ మీడియా, ట్రోలింగ్, తక్కువ నిడివి గల అడ్వర్టైజ్మెంట్ వంటి వాటిని ముందస్తుగా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకోవాలన్నారు. ఈ సారి 80ఏళ్ల పైబడిన వృక్తులు 40శాతం పైబడి అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు హక్కు కల్పించే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనివారు దరఖాస్తులు, వారికి ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో వీడియో గ్రఫీ నిర్వహించడంతో పాటూ ముందస్తు రూట్ మ్యాప్ తయారు చేస్తామన్నారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించాలి

- ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించాలి
- జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు.బుధవారం రోజున ఐడిఓసిలోని సమావేశ మందిరంలో మాడల్‌కోడ్, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వివిటి, వివిఎస్‌టి సహాయ ఖర్చుల టీమ్‌లకు శిక్షణ తరగతి నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఉద్యోగులు ఎన్నికల కమీషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. నిర్ణీత సమయానికి నివేదికలు సమర్పించాలని తెలిపారు.ఆయా టీమ్‌లకు పలుమార్లు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని,ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ తరగతుల సమయంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక టీమ్ అప్రమత్తంగా ఉండాలని,ప్రతి అంశాన్ని వీడియో గ్రఫీ చేయాలని,నగదు,మద్యం రవాణా జరుగుతున్న దృష్ట్యా బార్డర్ చెక్‌పోస్టుల వద్ద వాహనాల కదలికలను పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అన్నారు.అనాధికారికంగా 50 వేల నగదు కన్న ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని,ఆధారాలు లేని నగదు 10 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఇన్‌కం టాక్స్ అధికారులకు తెలియజేయాలని అన్నారు.తనిఖీల్లో భాగంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని అన్నారు.నిఘాను పటిష్టపరచాలని అన్నారు.సి విజిల్ యాప్‌ను ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షలు మించకూడదని,ఎక్కువ ఖర్చు అయిన యెడల డిస్ క్వాలిఫై అవుతారని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎక్స్పెండిచర్ టీమ్‌లు మూడు సార్లు తనిఖీ చేయాలని తెలిపారు.ప్రతి అభ్యర్థికి షాడో రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఖర్చు చేసే మెటీరియల్‌కు సంబంధించి ప్రతి ఒక్క ఐటంకు రేటు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫిక్స్ చేయడం జరిగిందని తెలిపారు.ప్రచారానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్లు, ఫ్లెక్సీలు, సోషల్ మీడియా,లోకల్ ఛానల్ వంటి వాటిలో ప్రచారం,ప్రింటింగ్ నిర్వహించే ముందు మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని తెలిపారు.వివిధ పార్టీల వారు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని వాటిపై ప్రింటర్,పబ్లిషర్,ప్రతుల సంఖ్య వంటివి ప్రచురించడం లేదని దృష్టికి వచ్చిందని,అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిట్ అధికారిణి స్వప్న మాట్లాడుతూ,నివేదికలు సక్రమంగా ప్రతి టీమ్ నిర్వహించే విధంగా చూడాలని,రోజువారి ఖర్చుల నివేదికలు క్రోడీకరించి పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమీషన్‌కు సమర్పించాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,మాస్టర్ శిక్షకులు తిరుపతి,సుధీర్,డిప్యూటీ సిఈవో రఘువరన్,జిల్లా ఆడిట్ అధికారిణి సుజాత,జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్‌కుమార్,వివిధ టీమ్‌ల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధరపై వరి ధాన్యం కొనుగోలును ప్రారంభించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కనీస మద్దతు ధరపై వరి ధాన్యం కొనుగోలును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. బుధవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి 2203, కామన్ రకం ధాన్యానికి 2,183 రూపాయలు ఒక క్వింటాల్‌కు నిర్ణయించబడిందని తెలిపారు. జిల్లాలో 31 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లాసహకార అధికారి శ్రీమాల, డిసిఎంఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్దపల్లి కార్యదర్శి పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు, హమాలీలు తదితరులున్నారు.

# రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- నామినేషన్ స్వీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్ల స్వీకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు జె.అరుణ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల పుతుందని, నవంబర్ 3 నుంచి రిటర్నింగ్ అధికారుల కార్యాల యంలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈ సందర్భంగా నామినేషన్‌ల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ అంశంపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముందస్తుగా డ్రై రన్ నిర్వహించాలని, మ్యానువల్స్ సంపూర్ణంగా చదవాలని, ఎవరికీ పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు మధుమోహన్, హనుమ నాయక్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ తదితరులున్నారు.



# నామినేషన్ పత్రాల స్వీకరణపై అవగాహన ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎన్నికల నియమ నిబంధనల మేరకు నామినేషన్ పత్రాలను స్వీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆర్వో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ విధులలో పాల్గొనే సిబ్బందికి నామినేషన్ల స్వీకరణ మాక్ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంఎల్ఏగా పోటీ చేసే అభ్యర్థులు వారి నామినేషన్‌లను దాఖలు చేయడానికి ఆర్వో కార్యాలయానికి వచ్చినప్పుడు, ఆర్వో కార్యాలయంలో వారి కొరకు ఓటర్ ఫెసిలిటేషన్, నామినేషన్ పత్రాలు అందించే కౌంటర్‌తోపాటు తదితర కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆర్వో కార్యాలయంలో కచ్చితమైన సమయాన్ని తెలిపే గోడ గడియారాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సిబ్బంది అందరూ నామినేషన్ పత్రాల పరిశీలన గురించి పూర్తి స్పష్టతతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు



నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కే.మహేశ్వర్, రాజు, తహసిల్దార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**- మాజీ ఎంపీ వినోద్ కుమార్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులందరిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందు కార్యక్రమంలో వినోద్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ఇష్టమైన జిల్లా కరీంనగర్ అని అన్నారు. కరీంనగర్‌లో మొదటి నుండి బీఆర్ఎస్‌విలో విద్యార్థి నాయకులు చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. అందుకే ఇక్కడి విద్యార్థి నాయకులకు పదవులను ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ కేసీఆర్ ఇస్తున్నారన్నారు. అందులో భాగంగానే సిద్ధం వేణును సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా, కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా పొన్నం అనిల్ కుమార్ గౌడ్‌లకు పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌వీ నాయకులకు మరికొంత మందికి ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యేలా పదవులను ఇస్తామన్నారు. మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో భారీ మెజారిటీతో అభ్యర్థులు గెలిచెలా విద్యార్థి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ పరిధిలో విద్యార్థి యువ సమ్మెలనం ఏర్పాటు చెయ్యాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్



పొన్నం అనిల్ కుమార్ గౌడ్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందె మాధవి మహేష్, రాజన్న సిరిసిల్ల జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఆరె రవి గౌడ్, పటేల్ శ్రావణ్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్, దూలం సంపత్ గౌడ్, బీఆర్ఎస్‌వీ నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, సోమిరెడ్డి రాజ నరేష్ రెడ్డి, వోడ్నాల రాజు, మల్లెంకి శ్రీనివాస్, మాడిశెట్టి అజయ్, రజ్జు, నారదాసు వసంత్, జక్కుల అఖిల్ గౌడ్, వినోద్, సతీష్, అఫ్రోజ్, శ్రీధర్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**- గడపలోనికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి**

**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్**

**- గంభీరావుపేటలో బీఆర్ఎస్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం**




**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమపథకాలను ప్రతీ ఇంటి గడపలోనికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు మరోసారి గుర్తుచేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వినోద్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధ్బంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు మరోసారి వివరించి చెప్పేందుకు ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎడారిలా ఉన్న గంభీరావుపేట మండలంలో మన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పలు ప్రాజెక్టులు నిర్మాణం చేసి, సాగునీరు అందించడం ద్వారా సస్యశ్యామలంగా మారిందన్న విషయాన్ని కార్యకర్త ప్రజలకు వివరించాలని కోరారు. దేశ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, అగ్రవర్ణ పేద విద్యార్థులకు 20 లక్షలు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వమేనని ప్రజలకు గుర్తుచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పరంగా మెడికల్ కళాశాలలు ఉండాలనే సంకల్పంతో ప్రతి జిల్లాకు ఒక్కటి చొప్పున ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికికే దక్కుతుందని తద్వారా ప్రతి ఏటా పదివేల మంది వైద్యులు రాష్ట్రానికి అందుబాటులోకి వస్తున్నారన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కేవలం ఐదు మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవని, ప్రతి సంవత్సరానికి కేవలం ఒక వెయ్యి మంది వైద్యులు మాత్రమే అందుబాటులోకి వచ్చేవారని, ఇలాంటి పరిస్థితిని ముఖ్యమంత్రి కెసిఆర్ సమూలంగా మార్చివేసి రాష్ట్రాన్ని వైద్యరంగంలో తీర్చిదిద్దారని వివరించారు. ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు 500 పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వచ్చాయన్నారు. భవిష్యత్తులో వైద్యపరంగా ఏలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎక్కడికక్కడ వైద్య సేవలు అందించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఆసరా పథకం కింద ఇచ్చే పెన్షన్ల నగదును కూడా సిఎం కెసిఆర్ పెంచారని, మరోసారి బీఆర్ఎస్ అధికారంలో రాగానే అసరా పెన్షన్ల నగదును గణనీయంగా పెంచుతారన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విభిన్న కోణంలో ఆలోచించి, విశ్లేశించి సిఎం కెసిఆర్ రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా మారి రాష్ట్ర ప్రభుత్వ పనులను ప్రజలకు వివరించి మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలతో మమేకం కావాలని కోరారు. ఓటు వేయమని అడుగడం పాత పద్దతని అలా కాకుండా ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం ఉన్న కష్టాలను వివరిస్తూ, ఇప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించినట్లయితే అనుకున్న మెజార్టీ వస్తుందని అందకు ప్రతి కార్యకర్త నెల రోజులు కష్టపడి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీపీ వంగ కరుణ సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, కో-ఆప్షన్ అహ్మద్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పెద్దవేని వెంకటి, పార్టీ మండల కో-ఆర్డినేటర్ రాజేందర్‌లతో పాటు వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

## బీజేపీ, కాంగ్రెస్ హింస రాజకీయాలు చేస్తుంది



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీ హింస రాజకీయాలు చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆరోపించారు. బుధవారం నగరంలోని 37వ డివిజన్ మంకమ్మతోటలో ప్రెస్ మీట్ ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్య అని, దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓటమి భయంతోనే హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారాని ఆరోపించారు. బీఆర్ఎస్ అంటే పార్టీ మాత్రమే కాదని, 60 లక్షల కార్యకర్తలు ఉన్న కుటుంబం అని చెప్పారు. ఒకరిపై చేసిన దాడిని, బీఆర్ఎస్ కుటుంబంపై చేసిన దాడిగా భవిస్తున్నామని అన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ పార్టీల గారడీ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరనే ఉద్దేశ్యంతో హత్య రాజకీయాలకు తెర తీశారని విమర్శించారు. పచ్చని తెలంగాణలో చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నుంచే బీఆర్ఎస్ విజయదంకా మోగిస్తుందనీ ఆశ భావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్లి ఓట్లను అడుగుతుందన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి చేసిన కుట్రలో ఉన్న సూత్రధారులు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, కుల్దీప్, గంగాధర చందు, ఆరె రవి, చంద్రశేఖర్, సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా మంత్రి కొప్పుల సతీమణి ఎన్నికల ప్రచారం

**వెల్గటూర్,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల స్నేహలత వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమెకు బిఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో కనివిని ఎరుగని అభివృద్ధి జరిగిందన్నారు.ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ప్రభుత్వం ద్వారానే కాకుండా ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ప్రజల సంక్షేమం,అభివృద్ధి తప్పవేరే ద్యాస లేని మహా నేత కొప్పుల ఈశ్వర్‌ను రాబోయే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,గ్రామ సర్పంచ్ బోడకుంటి రమేష్,ఉప సర్పంచ్ మోతుక్కూరి మంగ,వార్డుసభ్యులు పత్తిపాక సురేష్, మనోహర్, శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్, సింధూజరెడ్డి, అల్లం దేవమ్మ,మండల యూత్ అధ్యక్షులు బిడారి తిరుపతి, లాగిశెట్టి వెంకటేష్,దొరిశెట్టి మల్లేశం,పత్తిపాక తిరుపతి,రంగు రాజయ్య, సంగ రామయ్య,భూరగడ్డ సంతోష్,పోతరాజుల ప్రశాంత్, చంద్రశేఖర్, బి.మధు, నవీన్, కిషన్, మహేష్, మర్రి బాపు, లక్ష్మిరాజం, తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురేద్దాం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

కమలాపూర్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కమలాపూర్ మండలంలోని బత్తివానిపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. మండలంలోని గోపాల్ పూర్, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు నమ్ముతున్నారని, మూడవసారి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం 30వ తేది కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ని సిఎం కేసీఆర్ రెండుసార్లు మంత్రి పదవులు ఇస్తే నిలుపుకోలేక పోయాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు వస్తుంటారు, పోతుంటారు, కల్లిబొల్లి మాటలు చెప్తుంటారు కానీ ప్రజల కోసం పని చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ప్రజలు గుర్తించాలని తెలిపారు. ఉప ఎన్నికల సమయంలో ఈటల రాజేందర్ గ్రామాలలో అనేక హామీలు ఇచ్చారని కానీ గెలిచిన దగ్గర నుండి ఏనాడైనా ముఖం చూపించాడా అని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉందని లక్ష రూపాయల నిధులు అయిన తీసుకువచ్చాడా అని ధ్వజమెత్తారు. అలాంటి బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో కమలాపూర్ మండల ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. సిఎం కేసీఆర్ పై అక్కస్ కక్కుతూ రాష్ట్రం మొత్తంతిరుగుతున్నారే తప్ప హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల కోసం మాత్రం ఏమి చేయలేదని, ఓటుతో ఈటల రాజేందర్ కి బుద్ధి చెప్పాలని కోరారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం అదికారంలో ఉందని ఏ రాష్ట్రంలో కూడా అభివృద్ధి కి నోచుకోలేదని, కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తూ రైతుల పక్షాన నిలబడిన ఏకైక నాయకుడు సిఎం కేసీఆర్ అని కొనియాడారు. హుజురాబాద్ లో కౌశిక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సిఎం కేసీఆర్ కి కానుకగా ఇద్దామని, కార్యకర్తలు అందరూ యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 3 తర్వాత అధికారంలోకి రాగానే ఆసరా, వికలాంగుల పెన్షన్లు పెంచబోతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు దళిత బంధు, ఎమ్మెల్యేగా గెలవగానే బిసి బంధు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. కమలాపూర్ మండల ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పాడి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, జడ్‌పిటిసి లాండిగే కళ్యాణి లక్ష్మణ్ రావు, పిఏసిఎస్ చైర్మన్ పేరాల సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రాసేనా రెడ్డి, డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, గోపాల్ పూర్ సర్పంచ్ లడే గోపాల్, శనిగరం సర్పంచ్ పింగిళి రవళి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## పి.వి. హుజురాబాద్ జిల్లా సాధనే ధ్యేయం.

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్ తాలూకాకు మౌళికంగా, భౌగోళికంగా అన్ని విధాల అర్హతలు ఉన్నాయని, తక్షణమే తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంత 14మండలాల ప్రజల మనోభావాలను గుర్తించి, ఎన్నికలలోపు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పివి హుజురాబాద్ జిల్లా ఆయన నోట ప్రకటించాలని జిల్లా సాధన కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు హుజురాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరపత్రాల ఆవిష్కరణ నిర్వహించారు. జెఏసి కన్వీనర్ భీమోజు సదానందం మాట్లాడుతూ హుజురాబాద్ చుట్టు ఉన్న 16మండలాలను కలుపుకుని, జిల్లాగా ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రపంచ దేశాలకు సుపరిచితుడైన బహుభాషా కోవిధుడు, రాజానితజ్ఞుడు, స్వర్గీయ పివి నర్సింహరావు పేరును 29 రాష్ట్రాలలో ఎన్నో విధాలుగా చరస్మరణీయంగా ఆయన స్మరిస్తున్నారని, అలాంటిది పుట్టిపెరిగిన హుజురాబాద్ గడ్డ మీద ఆ మహనీయుని పేరున పివి జిల్లా ఏర్పాటు చేయడంలో ఆనాడు అడ్డుపడ్డ నాయకుల పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, కాలగర్బంలో కలిసిపోతారని జెఏసి ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికేనా పెద్ద మనస్సుతో జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈ నియోజకవర్గ ప్రజల మనోభావాలను గౌరవించి, వెంటనే జిల్లాగా వారి అధిష్టానాలతో ప్రకటింపజేయాలని ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందాలని జెఏసి విజ్ఞప్తి చేసింది. జిల్లా ప్రకటించే వరకు జెఏసి ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు పలకల ఈశ్వర్‌రెడ్డి, ఈదులగంటి రవీందర్‌రెడ్డి, పొడిశెట్టి వెంకట్రాజం, వేల్పుల రత్నం, ఆలేటి రత్నం, శ్యాంసుందర్, అయిలయ్య, జగన్నాదం, డాక్టర్ శేఖర్, వేల్పుల ప్రభాకర్, సమ్మయ్య, యవర్ధన్, రమణారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేయండి.. బీజేపిని గెలిపించండి

**- బీజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



పోలీంగ్ బూతు స్దాయి నుండి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మానకొండూర్ నియోజకవర్గం పార్టీని గెలిపించాలని బీజేపి కరీంనగర్ జిల్లా అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కోన్నారు.మండలంలోని వివిద గ్రామాలకు చెందిన బూతు కమిటీ అద్యక్షులుశక్తి కేంద్ర ఇంచార్జిలు,ముఖ్యనాయకులతో బుధవారం మల్లాపూర్ గ్రామంలో ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ బూతుల వారిగా ఉన్నటువంటి ఓటర్లను కలిసి కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలనిఅన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆరెపల్లి మోహన్ గతంలో ఎన్నో రకాల మంచి పనులు చేశారనిఅట్టి పనులను ప్రజలకుతెలుపాలని అన్నారు. వ్యక్తిత్వంలో ఆరెపల్లి మోహన్ ప్రజాదరణ కలిగిన నేత అని ప్కేన్నారు. రాజకీయంగా ఆపారఅనుభవం ఉన్నటువంటి నాయకున్ని ఎన్నుకోవాలనే ప్రజలకు వివరించాలని అన్నారు.నెలరోజుల పాటుగా పూర్తి స్దాయిలో కార్యకర్తలు పనిచేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటీసీ ఎడ్ల జోగిరెడ్డి,ఈసీ మెంబర్లు బూట్ల శ్రీనివాస్,మావురపు సంపత్‌తో పాటుగా వివిద గ్రామాలకు చెందిన ముఖ్యనాయకులు పాల్గోన్నారు.

### బీజేపీలో చేరిన యువకులు...

యువకులంతా బీజేపీకి మద్దతుగా నిలవాలని బీజేపీ అభ్యర్ది ఆరేపల్లి మోహన్ కోరారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన 90 మందివివిద పార్టీలకు చెందిన యువకులు మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారీ ఆద్వర్యంలో పాశం అజయ్,సింగసాని రాజు,పాశం వంశి,బత్తిని ప్రశాంత్ నేత్రుత్వంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరగా కండువాలు కప్పి సాదారంగా పార్టిలోకి అహ్వానించారు.ఈ కార్యర్కమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాద్యక్షులు బోనాల మోహన్,గుండోజ్ సంపత్,అన్నాడి రమణారెడ్డి,పాశం వెంకటయ్య,పల్లెకుమార్ తదితరులు పాల్గోన్నారు.

## స్వగృహం నుండి గోపాల్ పూర్‌కు ప్రచారానికి బయలుదేరిన ఎమ్మెల్యే అభ్యర్థి పాడి..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని స్వగృహంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించగా తన సతీమణి శాలిని రెడ్డి నుదుట తిలకం దిద్దడంతో వీణవంక మండల కేంద్రం నుండి వీణవంక మండలంలోని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధావ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయన సతీమణితో కాన్వాయ్ గా కమలాపూర్ మండలంలోని గోపాల్ పూర్ కు ప్రచారానికి బయలదేరారు.

## జమ్మికుంటలో అక్రమ మద్యం పట్టివేత.

**-జమ్మికుంట ఎక్సైజ్ సిఐ**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణం నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకుని అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన ముంజ యుగేందర్ అనే వ్యక్తి బుధవారం 6.3 లీటర్ల అక్రమ మద్యం బాటిళ్ళను ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తుండగా జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు జమ్మికుంట ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు. ఎన్నికల నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా మద్యాన్ని అమ్మిన, తరలించిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు రమాదేవి, కబీర్ దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుళ్ళు విశ్వజ్ఞ, పెద్దన్న, శైలజ, పద్మావతి లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు తుమ్మేటి రాజీనామా.. సొంతగూటివైపు అడుగులు.. ?

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఆనాడు కాంగ్రెస్ పార్టీలో పుట్టి పెరిగిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి 2018లో కేసిఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆనాటి నుండి పార్టీ బలోపేతానికి స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేసారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు తన రాజీనామా పత్రాన్ని భారత రాష్ట్ర సమితికి ఫాక్స్ ద్వారా పంపారు. 2019లో ఈటల రాజేందర్‌కు అండగా నిలిచి, అప్పటి టిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేసారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు రెండు పర్యాయాలు చైర్మన్‌గా పనిచేసిన సమ్మిరెడ్డికి ఈ ప్రాంత రైతాంగం హామాలీ కార్మికులతో, మార్కెట్‌లోని పలు అనుభంద సంస్థల కార్మికులతో సమ్మిరెడ్డికి అవినాభావ సంబంధాలు ఉన్నాయి. 2004, 2014లో, 2018లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అభ్యర్థిగా పోటి చేయడం కోసం ఏఐసిసి, పిసిసి అధిష్టానం వద్ద భిపాం కోసం పోరాటం చేసిన సమ్మిరెడ్డి పార్టీ టికెట్ దక్కకపోవడంతో సైలెంట్‌గా ఉండిపోయారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరి తనవంతుగా కృషి చేసిన పార్టీ గుర్తించకపోయిన, ఇప్పుడు జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో ప్రజలు, నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు వ్యతిరేకంగా కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ విలేకరుల సమావేశంలో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సమ్మిరెడ్డి బిఆర్ఎస్ పార్టీని వదలడం వల్ల పార్టీకి కొంత మేరకు నష్టమేనని, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సమ్మిరెడ్డి 4-5 రోజులలో సొంతగూటికి కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జరుగుతుంది.

# వివేక్ ఎంట్రీతో కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న 'జోష్'

**- వివేక్ కుటుంబానికి కోల్ బెల్ట్ ఏరియా పుట్టినిల్లులాంటిది**

**- కాక వెంకటస్వామి కల సాకారమైనట్లేనని సీనియర్ల అభిప్రాయం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు, సీనియర్ రాజకీయ నాయకులు భాజాపాకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఈ ప్రాంతంలో జోష్ పెరిగింది. వాస్తవానికి డాక్టర్ వివేక నందా కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి పునః ప్రవేశించడం ఈ ప్రాంతంలోని సీనియర్ రాజకీయ నాయకులు వివేక్ మంచి నిర్ణయం తీసుకున్నారని బాహాటంగా అంటున్నారు. ఎప్పుడో ఎనభైకి ముందు స్వర్గీయ కేంద్ర మాజీ కార్మిక మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా 1989లో పోటీ చేసి ఇక ఈ పార్లమెంట్ సెగ్మెంట్‌లో తిరుగు లేని ఏకైక నాయకుడిగా రెండు దశాబ్దాల పాటు ఒక వెలుగు వెలిగారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నియమించే నిర్ణయాధికారం కాక జి.వెంకటస్వామిదే. సర్వ అధికారాలు ఆయన చేతిలోనే ఏడు అసెంబ్లీ టికెట్లు ఉండేవి. వాస్తవానికి ఆయన ఢిల్లీ నుంచి అసెంబ్లీ టికెట్లు ఆయన అధిష్టానం నుంచి తీసుకు వచ్చి ఆయన ఇవ్వాలనుకున్న వారికి టికెట్లు ఇచ్చేవారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో ఆయన పార్టీ అధిష్టానం ఆయనే, ఏటూజెడ్ అంతా ఆయన చేతిలోనే ఉండేది. అందుకే ఆయన రాజకీయంగా వయస్సు మల్లిన తర్వాత చివరి సమయంలో పెద్ద కుమారుడు జి.వినోద్ చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా, చిన్న కుమారుడు డాక్టర్ వివేక నందను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించి కాక జి.వెంకటస్వామి రాజకీయంగా వైదొలిగారు. ఇంత పేరు, జాతీయ కాంగ్రెస్ పార్టీలో ఆయన శాశ్వత వర్కింగ్ కమిటీ సభ్యులు (ఎఐసిసి)గా కొనసాగించారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ అధినేత ఇందిరా గాంధీ, నాటి నుంచి ఆయన తుది శ్వాస విడిచే వరకు కూడా కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి వర్కింగ్ కమిటీ సభ్యునిగా కొనసాగారు. దాదాపు ఆరు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన కాక కుటుంబానికి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకులు వెంకటస్వామి. అందుకే డాక్టర్ వివేకా నంద తన తండ్రి పేరు చిరస్మరణీయంగా ఉండాలని వివేకా నంద ఆయన పేరును రాజకీయంగా వివేక్ వెంకటస్వామిగా మార్చుకున్నారు. ప్రస్తుతం వివేక్ వెంకటస్వామి కొన్ని రాజకీయ పరిణామాల కారణంగా బిజెపి, బిఆర్ఎస్‌లోకి మారినప్పటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అంటే వెంకటస్వామి కాకా కుటుంబంగా మాతృ సంస్థలోకి తిరిగి వచ్చారని అందరూ భావిస్తారు. ఇక నుంచి వివేక్ వెంకటస్వామి రాజకీయంగా చాలా పకడ్బందీగా అడుగులు వేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో వివేక్ వెంకటస్వామి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని అనుబంధం ఉంది. ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావడం అంటే తన సొంత ఇంటికి తాను పోయినట్లుగా సీనియర్ నాయకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ వాధులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఇక మీద ఆయనకు అన్ని విజయాలు సాధిస్తారు. ప్రజా నాయకుడిగా ఆయన వర్ధిల్లుతారు.

## సింగరేణి రిటైర్డు కార్మికులకు ఉచితంగా జిమ్ చేసే సదుపాయం కల్పిస్తా

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రిటైర్డు కార్మికులకు ఉచితంగా జిమ్ చేసే సదుపాయం కల్పిస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జవహార్ నగర్ సింగరేణి స్టేడియయంలో బుధవారం ఉదయం వాకర్స్‌ను, జిమ్ చేసే వారిని ఆయన కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రక్తాన్ని చెమటగా మార్చి పని చేసి, రిటైర్డు అయిన కార్మికులు వారి ఆరోగ్యం కోసం జిమ్‌కు వస్తే డబ్బులు కడితేనే జిమ్‌కు అనుమతి ఇస్తున్నారని, జిమ్ కూడా నిర్లక్ష్యానికి గురవుతుందని వారు ఆయన దృష్టికి తీసుకు రాగా, ఈ సందర్భంగా మాట్లాడుతూతాను గెలిచాక సింగరేణి రిటైర్డు కార్మికులు డబ్బులు కట్టకుండా ఉచితంగా జిమ్ చేసే సదుపాయం కల్పిస్తానని, సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి జిమ్‌లో నూతన పరికరాలను తీసుకొస్తానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మి కళ, ఆమె కుమారుడు యూత్ నాయకులు కందుల ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, పార్టీ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో వారు చేరారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, పోగుల వీరారెడ్డి, బండ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, కందే రవి ఉన్నారు.

## వైశ్యులకు అన్ని రకాలుగా సహకరిస్తున్నది కెసిఆర్

**- వైశ్యుల నూతన కమిటీ ప్రమాణ స్వీకార సభలో కోలేటి దామోదర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



వైశ్యులకు అన్ని రకాలుగా సహకరిస్తున్నది బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌చైర్మన్ కోలేటి దామోదర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం నాడు గోదావరిఖని ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షులు నటరాజ శేఖర్‌తోపాటు నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకార క్యార్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో వైశ్యులను అనేక రకాలుగా ప్రోత్సహిస్తూ అన్ని వర్గాలతోపాటు మిమ్మల్ని కూడా రాజకీయంగా, ఆర్థికంగా సహకరిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి వైశ్యులు సహకరించాలని వారు కోరారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు. గోదావరిఖని పట్టణంలోని వైశ్య భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో నూతన కార్యవర్గం, కుల పెద్దలు పాల్గొన్నారు.

## టాక్సీ స్టాండ్ అధ్యక్షునిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ టాక్సీ స్టాండ్ అధ్యక్షునిగా దాసరి బాలరాజ్ మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మూడవసారి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తోటి డ్రైవర్స్‌కు, ఓనర్స్‌కు, మిత్రులకు ఈ సందర్భంగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు బాలరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ట్రాక్సీ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

# పెద్దపల్లి వార్త



## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు మద్దెల శ్రీనివాస్, బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ అధికార ప్రతినిధి ఖాజా సిరాజోద్దిన్, బిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ మునీరుద్దీన్, బిఆర్ఎస్ 48వ డివిజన్ అధ్యక్షుడు ఎండి.నయీం పాషా, బిఆర్ఎస్ కార్యకర్త ఎస్‌కె.ఖరీం, బిఆర్ఎస్ 48వ డివిజన్ యూత్ అధ్యక్షులు ఖాజా మజహార్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు బుధవారం వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## అభివృద్ధికి అండగా నిలబడండి

**- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు**

**- సిపిఐ నుంచి సోమారపునకు మద్దతుగా చేరికలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండంలో తాను గతంలో చేసిన అభివృద్ధిని చూసి తనకు అండగా నిలబడాలని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ప్రజలను కోరారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ చంద్రబాబు నాయుడు కాలనీ, కెసిఆర్ కాలనీలలో ఆయన బుధవారం ప్రచారం నిర్వహించారు. సిపిఐ నాయకులు ఆమని శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు, పెద్ద మనుషులు వంద మంది సోమారపునకు మద్ధతుగా నిలవగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో చాలా మంది డబ్బుల సంచులతో వచ్చి గెలవాలని చూస్తున్నారని అన్నారు. ఓటుకు నోటుతో ఆశపడితే రామగుండంను అవినీతిమయంగా మారుస్తారని అన్నారు. డబ్బుల సంచులతో వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రామగుండం ప్రజలను డబ్బుతో ఎవరూ కొనలేరని, నీతి, నిజాయితీకే ఈ సారి రామగుండం ప్రజలు పట్టం కడుతారని అన్నారు. మరోమారు తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే రామగుండంను గతం కంటే మరింత అభివృద్ధి పరిచి, రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా నిలుపుతానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, రవి, కృష్ణ, బిక్షపతి, బండారి రాయమల్లు, వీరన్న, దీటి వెంకటస్వామి, చంద్రశేఖర్ గౌడ్, కిషన్ రావు, సురేష్, సత్యం, రాయలింగు, డేవిడ్, సురేష్, తాజ్, అరవింద్, కృప, సాగర్, సూరి, కిషోర్, శ్యాం రాజ్ తదితరులున్నారు.

# ప్రజలను ఆకర్షిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో

**- మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మెన్, వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు**

చొప్పదండి ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో బుధవారం స్థానిక వార్డు కౌన్సిలర్ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మెన్ వడ్లూరి గంగరాజు ఆద్వర్యంలో బుధవారం శాంతినగర్‌లోని వినాయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని గుర్రం సత్యనారాయణ ను మొట్టమొదటగా కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించి వార్డులోని గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి చొప్పదండి నియోజక వర్గ శాసనసభ్యులుగా సుంకె రవిశంకర్‌ను రెండోసారి, మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ మరింత అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కాంక్షించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అదినేత సిఎం కెసిఆర్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల సంక్షేమానికి ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా కారుజోరు దూసుకెళ్తుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను మరోసారి ఆశీర్వదించి ఆదరించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రాదేశిక సభ్యులు వడ్లూరి శోభన్‌బాబు, వార్డు అద్యక్షులు వడ్లూరి వెంకటస్వామి, తూర్పువాడ రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షులు, వార్డు ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాక్షులు కొక్కుల శ్రీనివాస్, బుర్ర శ్రీకాంత్, యువజన విభాగం అద్యక్షులు వడ్లూరి జానీ, ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు వడ్లూరి శ్రీనివాస్, నాగయ్య, కోదాటి రాజయ్య, వడ్లూరి అఖిల్, రాహుల్, కల్లెపల్లి హరీష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్వో కార్యాలయంలో నామినేషన్ స్వీకరణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్**



**పమేలా సత్పతి**

చొప్పదండి ప్రభాతవార్త: అసెంబ్లి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 3 తేది నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా ఆర్వో కార్యాలయంలో పకడ్బంది ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం చొప్ప దండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, ఆర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోసులను ఆర్వో (ఎసిఎల్బి)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుండి అసెంబ్లి ఎన్నికల కొరకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ముగిసే వరకు ఆర్వో కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకు మార్కింగ్ చేయాలని, నామినేషన్ వేయడానికి ఆర్వో కార్యాలయంలోనికి అభ్యర్థితో కలిసి ఐదుగురిని మాత్రమేలోనికి అనుమతించాలని తెలిపారు. కార్యాలయంలో నామినేషన్ పేపర్ అందించడానికి ఓటు వివరాలను గూర్చి తెల్సుకోవడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థులను సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా ముందే పరిశీలించుకోవాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం రికార్డు చేయాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ద్వారా జరిగే ధరణి రిజిస్ట్రేషన్ గురించి అడిగి తెల్సుకున్నారు. నియోజకవర్గంలోని అర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును పరిశీలించారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, చెకింగ్ విధానం, పట్టుబడిన తర్వాత చెపట్టే చర్యలను గురించి వాకబు చేశారు. అనంతరం చెక్‌పోస్టులో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఆర్వో ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ జక్కని నరేందర్, సిఐ రవీందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న ఏకైక సిఎం కెసిఆర్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




దేశంలోనే అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న ఏకైక సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా చేపట్టిన ర్యాలీలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి నాందాసు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం సంపన్నవర్గాల తరహాలో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాలని గొప్ప ఆలోచన చేసిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పది లక్షల రూపాయల నగదు బదిలీ పథకాన్ని దిత బంధును ప్రవేశ పెట్టి దళితుల అభ్యున్నతికి కృషి చేస్తుందని సిఎం కెసిఆర్ అని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో దళిత బహుజనులు అందరూ ఒక తాటిపైకి వచ్చి మంచి చేసే ప్రభుత్వానికి మంచి చేసిన నాయకున్ని దీవించాలని, సిఎం కెసిఆర్ రుణం తీర్చుకోవాలని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం దళిత సంఘాల జాయింట్ కమిటీ అధ్యక్షులు మైస రాజేష్, బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, న్యాతరి రాయమల్లు, మంథని లింగయ్య, కాంపల్లి సతీష్, బూడిద మహేందర్, దుబాసి బొందయ్య, ఆర్నకొండ వెంకటేశ్వర్లు, వడ్డెపల్లి శంకర్, రాసపల్లి రవి కుమార్, కల్వల రాజేష్, గద్దల శశిభూషణ్, శనిగరపు రామస్వామి, పెగడపల్లి నారాయణ, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా, నారాయణదాసు మారుతి తదితరులున్నారు.

# రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్ల స్వీకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్‌లు జె.అరుణె, శ్యాం ప్రసాద్ లాల్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, నవంబర్ 3 నుంచి రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈ సందర్భంగా నామినేషన్‌ల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు మధుమోహన్, హనుమ నాయక్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ తదితరులున్నారు.

## చొప్పదండి వార్త



# బిఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతు

చొప్పదండి ప్రభాతవార్త:




భారత రాష్ట్ర సమితి చొప్పదండి అసెంబ్లి అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతును తెలుపుతుందని ట్రస్మా రాష్ట్ర శాఖ అద్యక్షులు యాదగిరి శేఖర్రావు అన్నారు. ఈ మేరకు చొప్పదండి ట్రస్మా మండలశాఖ అద్వర్యంలో నిర్వహించిన ట్రస్మా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం బడ్జెట్ పాఠశాలలకు చేయూతను అందించిందని తమ సంఘం కృషి చేయాలని సూచించారు. ఆయన ఎమ్మెల్యే కాకముందు తమ ట్రస్మా సోదరుడని అన్నారు. 30 వసంతాలు విద్యారంగంలో సుదర్ఘీ సేవలను అందించి గతంలో ఎమ్మెల్యేగా రవిశంకర్ గెలిచి చొప్పదండి నియోజకవర్గంను అభివృద్ది చేశారని అన్నారు. మళ్లీ చొప్పదండి ఎమ్మెల్యేగా రవిశంకర్ ను గెలిపించుకునే బాద్యత మన ట్రస్మాపై కూడా ఉందని అన్నారు. అనంతరం కెప్టెన్ మధుసుదన్ రెడ్డి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి రామడుగు గంగాధర, బోయినిపల్లి, కొడిమ్యాల, మల్యాల తదితరమండలాల ట్రస్మా బాద్యులు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే తెలంగాణ అభివృద్ధి సాద్యం

**- చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం**

రామడుగు ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాద్యమని చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కోరుటపల్లి లక్ష్మిపూర్ గ్రామాల నుండి సుమారు 300 మంది యువకులు పెద్దలు మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికి నిరాశ చెందకుండా నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పోరాటం చేశానన్నారు. తనకు ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతానని ఇందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రుణమాఫీతోపాటు మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ హమీలను ప్రణాళిక బద్దంగా అమలు చేస్తామని, ఇందులో ఎలాంటి సందేహాలు లేవని హామీ ఇచ్చారు. బిజెపి, బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే సామాన్యుడు బారం మోయలేనంతగా తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పంజాల శ్రీనివాస్ గౌడ్, పులి ఆంజనేయులు, కొల రమేష్, ముత్యం శంకర్, ఎల్లయ్య, కాడే శంకర్, నర్సింగం, రాములుగౌడ్, కట్ల శంకర్, లక్ష్మణ్, బాపిరాజు, తోట రవి, దిలిప్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డను సంపుకుంటారా... సాదు కుంటారా...

## వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త.**

మీ బిడ్డను సంపుకుంటారా... సాదు కుంటారా... అని వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అడిగారు. వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ, న్యూ అర్బన్ కాలనీ కుల సంఘాలను, మహాలక్ష్మి వీధిలో ఉన్నటువంటి ముదిరాజ్ కుల సంఘాల సమావేశాలలో ఆయన బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బిడ్డను అందుబాటులో ఉండే బిడ్డను నన్ను ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని వేడుకున్నారు. మీరు మీ బిడ్డను చంపుకుంటారా... సాదుకుంటారా మీ ఇష్టం మీకు సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని, ఒక్క ఛాన్స్ ఇచ్చి చేతి గుర్తుపై ఓటు వేయాలని వేడుకున్నారు. ఆపద, సంపదలో మీకు అందుబాటులో ఉండి సేవ చేసిన వ్యక్తిగా నన్ను ఆశీర్వదించాలని, అధికార పార్టీ నుంచి పోటీ చేస్తున్న వ్యక్తి ఒక్కసారి ఆలోచిస్తే ఈ ప్రాంతానికి కానీ, ఇక్కడి ప్రజలకు గానీ సంబంధం లేని వ్యక్తి ఇక్కడ పోటీ చేస్తున్నాడని, కాబట్టి తగిన రీతిలో మీరు ఓటు ద్వారా బుద్ది చెప్పాలని ఆయన కుల సంఘాల సభ్యులను కోరారు. మూడు నెలల ముందు వచ్చే నాయకుడు కావాలా... 30 సంవత్సరాలు మీకు ఆపద, సంపద, కష్ట సుఖాలోల ఉన్న నేను కావాలా ఒక్కసారి గమనించాలని, మళ్లీ వేములవాడ ప్రాంత ప్రజలు మోసపోవద్దని, ఒక్కసారి తనకు ఛాన్స్ ఇచ్చి, చేతి గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# వేములవాడ వార్త

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా రాజు



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా జోగాపూర్ గ్రామానికి చెందిన గద్దరాశి రాజును నియమిస్తూ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెట్టేం నవీన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని అసెంబ్లీ నియోజక వర్గ కో ఆర్డినేటర్ బొజ్జ మల్లేశం రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరే విధంగా సోషల్ మీడియా వేదికగా పార్టీ గెలుపే ధ్యేయంగా, పార్టీ పెద్దల సూచన మేరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రాజును ఆది శ్రీనివాస్ అభినందించారు.

## వేములవాడ రూరల్ మండలంలో బిజెపికి బిగ్ షాక్

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ రూరల్ మండలంలో బిజెపికి భారీ ఎదురు దెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన బిజెపి ఎస్సీ మోర్చ రూరల్ మండల అధ్యక్షుడు లక్కె కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ లింగంపల్లి శంకరయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లింగంపల్లి హనుమంతు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎడపల్లి రాజయ్యతోపాటు సుమారు 40 మంది యువకులు బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో నూతనంగా చేరిన యువకులు రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి బండ మల్లేశం యాదవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఏష తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ గడ్డం హనుమండ్లు, నాయకులు రోమాల ప్రవీణ్, మల్లారం తిరుపతి, చంద్రగిరి అంజయ్య, బండారి శ్రీనివాస్ గౌడ్, ఎడపల్లి విష్ణు, మహేష్ తదితరులున్నారు.

## చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకు మద్ధతుగా ప్రచారం




**చందుర్తి, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అబ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావుకు మద్ధతుగా చందుర్తి మండలం తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారంనిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు కూతురు నిహారిక ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటా వివరిస్తూ లక్ష్మీనర్సింహ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, రామన్నపేట సర్పంచ్ దుమ్ము అంజయ్య, నాయకులు నగేష్, వెంకటేష్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్ధతుగా ప్రచారం

**చందుర్తి, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావుకు మద్ధతుగా చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ మాదిగ, మాల మ్యాదరి సంఘాల మద్ధతును స్థానిక టిఆర్ఎస్ నాయకులు కోరారు. వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు మార్త గంగాధర్, కుమ్మరి మల్లయ్య, రవీందర్ రెడ్డి, సంజీవ్, మర్రి భూమయ్య, రాగుల సాగర్, బత్తుల అనిల్ తదితరులున్నారు.



## వేమలవాడ విద్యార్థులకు పతకాలు





**వేములవాడ, ప్రభాతవార్త**

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలో ఆదివారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, 35, 45 కేజీల విభాగంలో జరిగిన కరాటే పోటీల్లో వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌కు చెందిన సిహెచ్.సూర్య సుశీల్, హంసినీ స్కూల్‌కు చెందిన ఎ.హరిహరన్, సిరిసిల్ల పట్టణ కేంద్ర విద్యాలయంకు చెందిన శివ చరణ్ తేజ సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గౌతం మోడల్ స్కూల్ కరస్పాండెంట్ బుర్ర ఉమా రమేష్, ప్రిన్సిపాల్ రమేష్, హంసిని స్కూల్ కరస్పాండెంట్ సంతోషాతోపాటు అధ్యాపక బృందం, విద్యార్థుల బుధవారం వారిని అభినందించారు.

## ఘనంగా పౌర సంబంధాత అధికారి దశరథం జన్మదిన వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త.**

రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక కార్యాలయంలో అభిమానుల మధ్య దశరథం జన్మదిన కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, ప్రెస్‌క్లబ్‌ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, కార్యవర్గ సభ్యులు కోడం గంగాధర్‌లు జన్మదిన వేడుకల్లో పాల్గొని పౌర సంబంధాల అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.



## మల్యాలలో బిజెపి నాయకుల ప్రచారం



**చందుర్తి, ప్రభాతవార్త:**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బుధవారం బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని కుల సంఘాలను కలిసి బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరారు. అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ బిజెపికి ఓటు వేయాలని కోరారు. గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు కలిసి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వేములవాడ నియోజక వర్గ బిజెపి అభ్యర్థికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రాబోయే నవంబర్ 30వ తేదీన కమల పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామ బిజెపి కార్యకర్తలు లోకోజు సతీష్, నాయకులు దుర్శెట్టి రాజు, చెన్నమనేని మదన్ రావు, గుర్రం శ్రీనివాస్, పాటి సుధాకర్, మోతుకుపలి మధు, జాల గంగాధర్, గొల్లపల్లి సాయి కృష్ణ, నగురం తిరుపతి, పొంచెట్టి అంజయ్య, పంచెరుపుల దివ్య సాగర్, పొలాస ప్రమోద్, హరీష్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన శ్రీధర్ బాబు

**రామగిరి-ప్రభాతవార్త**

మండలం లోని బేగంపేట ఎక్స్ రోడ్,రత్నాపూర్ కు చెందిన కట్కూరి సాయితేజ ఇటీవలే రోడ్డు ప్రమాందలో మృతి చెందగా బుధవారం రోజు వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శించారు.అనంతరం సాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త :

ఆయిల్ ఫామ్‌పై అవగాహన,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని రైతు వేదిక యందు ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత మెలకువలు గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయిల్ ఫామ్ మొక్కలు ఒక ఎకరానికి 57 మొక్కలు నాటుకోవాలని మొక్క మొత్తం ధర 210/- రూపాయలు సబ్సిడీ 190/- రూపాయలు రైతు చెల్లించవలసినవి 20/- రూపాయలు అని తెలియజేశారు.డ్రిప్పు సదుపాయం కింద ఓసి,బీసీలకు గాను 90 శాతం సబ్సిడీ ఎస్సీ,ఎస్టీలకు గాను 100శాతం సబ్సిడీ కింద డ్రిప్పు సౌకర్యం ఇవ్వడం జరుగుతుంది. అంతర పంటలకు గాను ప్రోత్సాహకం క్రింత నాలుగు సంవత్సరాల వరకు 4200/- రూపాయలు చెల్లించడం జరుగుతుంది. ఈ పంటకు చీడ,పీడల సమస్యలు తక్కువగా ఉంటాయి. వర్షాలు,వడగండ్ల వాన,వరదలతో పంట నష్టం జరగదు.డ్రిప్ ఇరిగేషన్ కారణంగా నీరు,విద్యుత్ వృథా బాగా



తగ్గించబడుతుంది. ఈ సమావేశానికి ఏఈవో జి.కిరణ్మయి,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ హరీష్ పెద్దాపూర్,తేలుకుంట గ్రామ రైతులు తీగల కనకయ్య, గడ్డమీద శ్రీనివాస్,తోగరు శ్రీనివాస్,కల్లేపెల్లి అంజయ్య,గుండు రామకృష్ణ,గడ్డం శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరుతున్న బిఆర్ఎస్ శ్రేణులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నుండి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి.బుధవారం శివపల్లి గ్రామంలోని టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలుమారు కనకయ్య మండల శ్రీశైలం రైతు సమన్వయ సమితి సభ్యుడు మండల గట్టయ్య మనోహర్‌రెడ్డి మండల సంపత్ బలంతుల ఎల్లప్ప చిన్న భూమయ్య య్య,కొండయ్య పురుషోత్తం,అంజయ్య,కోట సమ్మయ్య,వ హేందర్,భూకల శ్రీకాంత్,కుదుదుల నరేష్,వంశీ,సు ల్తానాబాద్‌కు చెందిన ఎండి రహీం,ఓదెల,జూలపల్లి మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి విజ్జన్న కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం



కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,సర్పంచులు ఎ ెంకట ేశ్వరరావు,సింగిరెడ్డి,ఎల్లమ్మ,రాజేశ్వర్‌రెడ్డి,ఎలిగేడు ఉపసర్పంచి కోరుకంటి వు,దుగ్యాల సంతోష్‌రావు,అమ్ముల రమేష్,గుదల శ్రీనివాస్‌రెడ్డి,కనకయ్య,సంతోష్,ఎండి రఫీ,ఎండి మోబిన్,ఎండి పరీద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## నవంబర్ 15లోపు ఇంటిపన్నులు వసూలు చేయాలి

### - ఇంఛార్జీ ఎంపిడివో శేషయ్యసూరి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని గ్రామపంచాయతీల్లో నవంబర్ 15లోపు ఇంటిపన్నులను 75శాతం వసూలు చేయాలని ఇంఛార్జీ ఎంపిడివో శేషయ్యసూరి అన్నారు. బుధవారం మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిపన్నులు వసూలు చేయుటలో ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని 75శాతం వసూలు చేయుటానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు మారుతీ, రేణుక, రాజ్యలక్ష్మి, ప్రశాంత్, వికాస్, సుమన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఏర్పర్చిన కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సీఈవో రాజిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి సత్యంరావులతో పాటు పలువురు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నాయకులు ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని శాలపల్లి, ఆదుపపల్లి గ్రామాలలో బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అధ్వర్యంలో గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటి మాజీ మండల అధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, నాయకులు పూసాల తిరుపతి, సింగసాని స్వామి, బండారి శ్రీనివాస్, గోగూరి సతీష్ రెడ్డి, పురుషోత్తం, అనీల్ గౌడ్, అమిరిశెట్టి మల్లారెడ్డి, తోట మల్లేశం, నీరటి రాజేందర్, కుంచె రాజేందర్, బొడ్డు రమేష్, కట్ల సత్తయ్య, వడ్లూరి ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## మానేరు వాగులో చిక్కుకుని వ్యక్తి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



చేపలు, ఎండ్రికాయల వేటకు వెళ్లి ఒక వ్యక్తి మానేరు వాగులో చిక్కుకుని మృతి చెందిన సంఘటన బుధవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన నూనే సత్తయ్య (38) వ్యక్తి మంగళవారం చేపలు, ఎండ్రికాయలు పట్టడానికై నర్మాల మానేరు వాగులోకి వెళ్లి తెల్లవారిన ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబీకులు నర్మాల ప్రాజెక్టు కింది వాగులో వెతుకగా వాగులోని బండరాళ్ల మధ్య తన భర్త శవమై కనిపించాడని భార్య లిరా పోలీస్‌లకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. వాగులో నీళ్ల బాగాఉండి ఇరుకుగా ఉండి మధ్యలో బండరాళ్ల ఉండి ఈత కొట్టలేక ఊపిరాడక తన భర్త మృతి చెందినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతునికి భార్య పిల్లలు కల్గివున్నారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన మృతుని కుటుంబానికి తాము ఉన్నామని భరోసా కల్పిస్తూ పదవతరగతి స్నేహితులు బుధవారం కుటుంబానికి చేయూతనందించారు. గ్రామానికి చెందిన భూక్య రవి అనారోగ్యంతో మృత్యువాతకు గురికాగా, పదవతరగతి స్నేహితులంతా కలిసి తాము ఉన్నామని రూ. 31వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందచేశారు. చేయూతనందించిన స్నేహితులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని కూనారం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని గ్రామంలోని జగదాంబ మాత ఆలయంలో పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. అనంతరం స్వర్గీయ గీట్ల ముకుందరెడ్డికి నివాళి అర్పించి ర్యాలీగా అంబేద్కర్ చౌక్ చేరుకొని డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 03 ప్రకారం ఏర్పాటు కాబడిన రాష్ట్రాన్ని దోపిడీ దొంగల పాలన నుండి విముక్తి గావించాలని పిలుపునిచ్చారు. ర్యాలీ కొనసాగిస్తూ బాబు జగజీవన్ రామ్ కూడలికి చేరుకొని మహనీయుల ఆదర్శాలతో పారదర్శకమైన పాలన కాంగ్రెస్ అందింస్తుంది అని,కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి చింతకుంట విజయ రమణారావు ను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సాధనవేనా రాజేశ్వరి కొమురయ్య, మాజీ సర్పంచ్ దొనికెన మొగిలి,వార్డు సభ్యులు ఎడెల్లి పద్మ మొండయ్య, కోట కుమార్,మండల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కవ్వంపల్లి శ్రీకాంత్,యువజన అధ్యక్షులు పెండెం శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు దొమ్మటి రాజయ్య, కొట్టె శంకర్,మీసాల కుమార్,బంధారపు మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

### భక్తులతో కిటకిటలాడిన గణపతి దేవాలయం

మంథని - ప్రభాతవార్త



ఆశ్వీయుజ మాసంలో వచ్చిన సంకష్టహార చతుర్థిని ఎంతో పవిత్రంగా బావించిన భక్తులు బుధవారం చతుర్థివేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గణపతి దేవాలయంలో తెల్లవారుజామునుండే భక్తులు దేవాలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంకష్టహార చతుర్థిరోజున గణపతి దేవున్ని పూజించి ఉపవాసాసం ఉంటే కష్టాలు తీరిపోతాయని భక్తుల నమ్మకం. ఈరోజు స్వామివారకి మోదుకలను నైవేద్యంగా పెట్టి భకు _ లు పూజిస్తారు. సంకష్టహార చతుర్థిని పురస్కరిచంకుని దేవాలయం పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము

# మంథని వార్త

## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వాహానాన్ని తనిఖీ చేసిన పోలీసులు

మంథని - ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రయాణించే వాహానాన్ని బుధవారం పోలీసులు తనిఖీ చేశారు. మంథని నుండి కాటారం వైపు వెలుతున్న శ్రీధర్‌బాబు వాహానాన్ని పోలీసులు ఆపి వాహనంలోని బ్యాగ్‌లను తనిఖీ చేశారు. కాగా పోలీసులు వాహనాన్ని తనిఖీ చేసే సమమంలో శ్రీధర్‌బాబు కిందకు దిగి పోలీసులకు పూర్తిస్థాయిలో సహాకరించారు.

# వేదవిద్యకు ప్రభుత్వం ఎంతో తోడ్పాడు అందిస్తుంది

### - జనార్ధనానంద సరస్వతీ ట్రస్టు చైర్మన్

మంథని - ప్రభాతవార్త



వేదవిద్య సృష్టిని రక్షిస్తుందని దేశాన్ని సుబిక్షంగా ఉంచుతుందని శ్రీ జనార్ధనానంద సరస్వతీ ట్రస్టు చైర్మన్ సాయినాథ శర ్మ అన్నారు. బుధవారం నృశింహాకిరణ్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేదాన్ని రక్షించాల్సి న భాద్యత ప్రతి ఒక్కరిపైన ఉందని వేదాని ్న రక్షించటానికి పరమాత్ముడు మత్సా వతారం ఎత్తాడన్నారు. ప్రస్తుతం ఘనాపాటుల సంఖ్య క్రమక్రమంగా తగ్గిపోతుందని తిరిగి పూర్వవైభవం తీసుకరావటానికి తమ ట్రస్టు అనేక కార్యక్రమాలు చేపట్టుతుందన్నారు. జిల్లాకు ఒక వ వేద సభ ఉండాలని వేదం ధర్మాన్ని రక్షిస్తుందన్నారు. 23వ మహాసభను వేదగడ్డగా పేరుగాంచిన మంత్రపురిలో ఏరా ్పటు చేయటం ఎంతో సంతోషకరమన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. చివరిరోజు పట్టణంలో శోభయాత్ర నిర్వహించటం జరుగుతుందన్నారు. రాష్ట ్రంలోని హైదరాబాద్, సంగారెడ్డి, కల్వకుర్తి,, భద్రాచలం తదతర ప్రాంతాల్లో వేదం చదువుకున్న విద్యార్థులకు మంథనిలో వేద పరీక్షలుల నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్ష నిర్వహించటానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో తొడ్పాటును అందిస్తుందన్నారు. మంథనిలో 5రోజుల పాటు వేద సభలను ఏర్పాటు చేసుకోవటానికి ప్రభుత్వం రూ. 5లక్షల గ్రాంటు ఇచ్చిందన్నారు. వేద పరీక్షలు రాయాలంటే రాజమండ్రికి వెళ్లాల్సి వచ్చేదని నేడు ఆ పరీక్షలను మంథనిలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 500మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి బ్రహ్మానంద శర్మ, గట్టు నారాయణ గురూజీ, సీతారామాసేవాసదన్ అద య్క్షుడు హరిబాబు, నల్లగొండ హరి, శశిభూషణ్‌కాచే, దుద్ధిళ్ల గణపతి, పల్లిప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వసంతరెడ్డి

మంథని - ప్రభాతవార్త



కాటారం మండలానికి చెందిన రాజకీయ నాయకుడు బండ వసంతరెడ్డి బుధవారం ఎఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శ్రీధర్‌బాబు ఆయనకు పార్టీ కండువాకప్పి పార్ట ీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మట్లాడుతూ వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీపైన నమ్మకంతో పార్టీలో చేరుతున్న నాయకులకు ఆయన శుబాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృసిచేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు నాగినేని జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ఘటనపై తాహసీల్దార్‌కు వినతిపత్రం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాకలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి ప్రచారం చేస్తున్న సమయంలో కత్తితో దాడి చేయటం అమానుషమని దాడిచేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం కమాన్‌పూర్ తాహసీల్దార్‌కు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. బిఆర్ఎస్ పార్టీకి వస్తున ప్రజాదరణ చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు దాడులు చేయిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన దుబ్బపల్లి గ్రామస్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని దుబ్బపల్ల ి గ్రామానికి చెందిన ఎరుకుల గూడెం గ్రామస్థులు బుధవారం బిజెపి దుబ్బపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ మేరకు వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మంథని గడ్డపైన బిజెపి జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, మండల అద్యక్షుడు రాజేందర్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్, ఆరె ఓదెలు, బూడిద రాజు, చాంద్‌పాషా, గుమ్మడి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

మంథని - ప్రభాతవార్త



ఎన్నికల్లో ప్రచారంచేస్తున్న దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపైన కత్తితో దాడిచేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ బుదవారం బిఆర్ఎస్ నాయకులు తాహసీల్దార్ రాజయ్యకు వినతిపత్రం అందించారు. బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు ఆదేశం మేరకు తాము వినతిపత్రం అందించటం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థులకు మరింత రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకుల సెగ్గెం రాజేష్, జంజర్ల శేఖర్, వేల్పుల గట్టయ్యా, ఖలీల్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌పేట్‌లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండంలోని పెంచికల్‌పేట్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలను ఇంటింటికి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఇచ్చిన హామిలను అమలు చేస్తుందిన వారు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించుకోవాలని కాం గ్రెస్ ప్రభుత్వం ద్వారనే పేదలకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్, యూత్ కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం





**- కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కొరకు జిల్లాలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, చిగురుమామిడి మండలాలకు చెందిన పీఓ, ఏపీఓలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. అనంతరం ఉజ్వల పార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మానకొండూర్ నియోజకవర్గం స్ట్రాంగ్ రూం, డిస్ట్రీ బ్యూషన్ కేంద్రం, పార్కింగ్‌లను పరిశీలించారు. పోలింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లా నుండి పంపించే ప్రతి నివేదికను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న బిఎస్ఎఫ్ సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ రిటర్నింగ్ అధికారి, జేసీ లక్ష్మీ కిరణ్, తహసిల్దార్ కనకయ్యలు, అనుపమ రావు, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రచారం ప్రారంభం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎంపీ, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ తరపున బీజేపీ శ్రేణులు, ఆయన కుటుంబ సభ్యులు బుధవారం ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల కోసం సిద్ధం చేసిన ప్రచార రథాలకు శ్రీ మహాశక్తి ఆలయం వెలుపల ప్రాంతంలో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు, బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, ఇంటింటి ప్రచారాన్ని 57వ డివిజన్‌లో చేపట్టారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, కుటుంబ సభ్యులు పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఇంటికి వివరిస్తూ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రతి ఇంటికి వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెట్టి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్పొరేటర్‌గా, పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్‌కుమార్‌ని గెలిపించుకున్నామని, ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ శాసనసభ్యునిగా ఆయననే గెలిపించుకుంటామని స్థానిక ప్రజలు మహిళలు హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమానికి బీజేపీ జిల్లా ముఖ్య నేతలు, కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ ప్రభాతవార్త:** నవంబర్ 3వ తేదీ నుండి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న దృశ్యా ఆర్ఓ కార్యాలయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం చొప్పదండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, అర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌లను ఆర్ఓ(ఎసిఎల్బీ)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవంబర్ 3 నుండి అసెంబ్లీ ఎన్నికల కొరకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ముగిసే వరకు ఆర్ఓ కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకు మార్కింగ్ చేయాలని, నామినేషన్ వేయడానికి ఆర్ఓ కార్యాలయంలోనికి అభ్యర్థితో కలిపి 5 గురిని మాత్రమే లోనికి అనుమతించాలని తెలిపారు. కార్యాలయంలో నామినేషన్ పేపర్ అందించడానికి, ఓటు వివరాలను గూర్చి తెలుసుకోవడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా ముందే పరిశీలించుకోవాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం రికార్డ్ చేయాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ద్వారా జరిగే ధరణి రిజిస్ట్రేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు నియోజకవర్గంలోని అర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును పరిశీలించారు. చెక్ పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, చెకింగ్ విధానం, పట్టుబడిన తరువాతే చేపట్టే చర్యలను గురించి వాకబు చేశారు. అనంతరం చెక్ పోస్ట్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఆర్ఓ ప్రవుల్ దేశాయ్, తహసిల్దార్ జక్కని నరేందర్, సీఎ రవీందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# కరీంనగర్ కలెక్టర్ క్యాంప్ నివాసంలో చోరీ

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న గోపి బదిలీ అయిన విషయం విధితమే. ఈ క్రమంలో తెల్లవారితే హైదరాబాద్‌లో రిపోర్టు చేయాల్సి ఉండగా, కలెక్టర్ పడుకున్న సమయంలో అక్టోబర్ 29 అర్ధరాత్రి చోరీ జరిగినట్లు కలెక్టర్ ఉదయం గుర్తించినట్లు సమాచారం. ఈ విషయంపై కలెక్టర్ క్యాంప్ కార్యాలయం సూపరిండెంట్ అక్టోబర్ 31న సాయంత్రం కరీంనగర్ వన్ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. బ్రౌన్ కలర్ బ్యాగ్, ల్యాప్ ట్యాప్, డిజిటల్‌కీ, పెన్ డ్రైవ్, ఫోటోలు చోరీ చేయబడినట్లు ఆ కప్లెంట్‌లో సూపరిండెంట్ పోలీసులకు వివరించారు. ఇరవై నాలుగు గంటల పోలీసు పహారా ఉండే క్యాంపు కార్యాలయం చోరీ జరగడం జిల్లాలో చర్చనీయాంశం అయింది. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ పుటేజీని పరిశీలించి, దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## కళాకారుడు సురేష్ నాయక్‌ను విధుల నుండి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారిణి, షేక్ యాస్మిన్ భాషా



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు సురేష్ నాయక్‌ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ భాష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల కమీషన్ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఏ పార్టీకి పక్షపాతంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవద్దని తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్య కార్యదర్శి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని,జిల్లాలో పనిచేస్తున్న కళాకారుడు సురేష్‌నాయక్ ఎన్నికల కమీషన్ ఆదేశాలను ఉల్లంఘించి అక్టోబర్ 28న ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్‌లో జరిగిన బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి ప్రచార సభలో పాల్గొని ప్రచారం నిర్వహించినందున అతనిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జిల్లా పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ అమలు

**- జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేదీ నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్‌లు, సభలు,సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీస్ వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్నివర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తా

**- వివిధ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి గంగుల**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రజల ఆశీర్వాద బలమే నాకు కొండంత బలమని, నన్ను మరోసారి ఆశీర్వదించి, గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీ పార్టీలని, ఆ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణ మరోసారి గుడ్డిదీపం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా ప్లంబర్ అసోసియేషన్, ఫోర్ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గంగుల కమలాకర్, ప్లంబర్స్, ఫోర్ వీలర్స్, మెకానిక్స్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన కరీంనగర్ ప్రజలకు మంత్రి గంగుల కృతజ్ఞతలు తెలిపారు. హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన మీరుణం తీర్చుకునేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. తెచ్చుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో దూసుకుపోతుందని, అభివృద్ధి చెందుతున్న తెలంగాణను మరోసారి దొంగల పాలు చేయొద్దని కోరారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్‌లతో ఇక్కడి యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. మన ముత్తాతలు చేసిన తప్పుకు 50 సంవత్సరాలుగా దరిద్ర్యాన్ని చూశామని, ఇప్పుడు మనం తప్పు చేస్తే మరో 50 సంవత్సరాలు మన భవిష్యత్ తరాలు దరిద్రాన్ని చూసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులు నా కోసం కష్టపడితే 5 సంవత్సరాలు మీ కోసం కష్టపడుతానని హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీలు ఓట్ల కోసం వస్తున్నారని, మీ పవిత్రమైన ఓటును ఆ పార్టీలకు వేసి వృధా చేయొద్దన్నారు. మరోసారి నాకే ఓటు వేసి, ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.